## జీవన్ రెడ్డి గారు... మా రోజులు వస్తాయి గుర్తుపెట్టుకోండి

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సూర్య, మెట్‌పల్లి



(వివరాలు 2లో)


# కరీంనగర్ సూర్య



పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 26 జనవరి 2024 | 13పేజీలు




# గాలిలో దీపంలా ప్రజారోగ్యం



- ◆ హెూటళ్లు, రెస్టారెంట్‌లలో శుభ్రత కనుమరుగు
- ◆ ఆహార పదార్థాల తయారీలో నాణ్యతకు తిలోధకాలు
- ◆ హెూటళ్లు, రెస్టారెంట్ల పై కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ◆ తూ తూ మంత్రంగా తనిఖీలు - రోగాల బారిన పడుతున్న ప్రజలు

సూర్య, మెట్‌పల్లి

మెట్ పల్లి డివిజన్ పరిధిలోని హెూటళ్లు, రెస్టారెంట్‌లు, టిఫిన్ సెంటర్‌లలో ఆహార పదార్థాల తయారీలో నిర్వాహకులు నాణ్యతకు తిలోధకాలు ఇస్తున్నారు. దింతో ప్రజల ఆరోగ్యం గాలిలో దీపంల మారింది. ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రశ్నర్తకం కావడంతో ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. 2లో





## సర్పంచ్ ఎన్నికలు
# ఇప్పట్లో సాధ్యం కాదు

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

- గత ప్రభుత్వం సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లులను పక్కదారి పట్టించింది
- త్వరలో సీఎం ఆధ్వర్యంలో రాజన్న ఆలయ అభివృద్ధిపై సమీక్ష

సూర్య వేములవాడ



సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న అనంతరం ఆమె ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి మీడియతో మాట్లాడాతూ సర్పంచులకు చెల్లించాల్సిన 16 నెలల బిల్లులకు సంబంధించిన రూ.1200 కోట్లను గత సర్కార్ పక్కదారి పట్టించిందని మంత్రి (మిగతా 2లో)



## గల్లీలో ఎవరున్నా సరే
# ఢిల్లీలో మోదీ ఉండాల్సిందే

- మోదీ లేని భారత్‌ను ఊహించుకోలేం
- పాస్ పోర్టుకు మించిన వజ్రాయుధం "ఓటు"
- కరీంనగర్ నవ యువ ఓటర్ల సమ్మేళనంలో

**బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మోదీ ఉండాల్సిదేనని అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. మోదీ లేని భారత్ ను ఊహించుకోలేమని, దేశ చరిత్రను మార్చే పనులన్నీ ఆగిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకోసం నేటి యువత పూర్తిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పాస్ పోర్టు కంటే విలువైన వజ్రాయుధం "ఓటు" ఓటు హక్కుతో మీ తలరాతతోపాటు దేశ భవిష్యత్తును కూడా (మిగతా 2లో)





# గాలిలో దీపంలా ప్రజారోగ్యం

**పుట్టగొడుగుల్లా టిఫిన్ సెంటర్లు**

పట్టణ పరిధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పుట్టగొడుగుల్ల టిఫిన్ సెంటర్ లు వెలుస్తున్నాయి. అలాగే పదుల సంఖ్య లో హొటళ్ళు, రెస్టారెంట్ లు, ధాబాలు నడుస్తున్నాయి. ఇక భారీ సంఖ్యలో టీ స్టాల్లు వెలుస్తున్న అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో ఆయా హొటల్లలోని ఆహార పదార్తలలో నాణ్యత కనుమరుగు అవుతోంది. హొటళ్ళు, టిఫిన్ సెంటర్లు నిబంధనలు తుంగలో తొక్కి నాణ్యత లేని ఆహార పదార్థాలు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. మెట్ పల్లి సబ్ డివిజన్ గా ఏర్పడడంతో ఇక్కడికి తమ అవసరాల నిమిత్తం మెట్ పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల తో పాటు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లి, మోర్తాడ్, నిర్మల్ జిల్లా ఖానాపూర్, నిర్మల్ నుండి ప్రజలు నిత్యం వందల సంఖ్యలో మెట్ పల్లికి వస్తున్నారు. దింతో వారు అల్పాహారంతో పాటు అప్పుడప్పుడు భోజనం చేయాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఆయా హొటళ్ళు, రెస్టారెంట్ల లో భోజనం చేసిన ప్రజలు రోగాల బారినపడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

**జాడలేని తనిఖీలు...**

పట్టణ పరిధిలోని రెస్టారెంట్ లలో అధికారుల నిఘా కొరవడింది. కొద్ది రోజుల క్రితం స్థానిక ఆర్.బి రెస్టారెంట్ లో మున్సిపల్ అధికారులు చేపట్టిన తనిఖీలలో కుళ్లిన మాంసం, భూజు పట్టిన పదార్థాలు బయటపడ్డాయి. దింతో అధికారులు జుర్మాన విధించి, హెచ్చరించి వదిలి పెట్టారు. ఈ సంఘటనతో కొన్ని రోజులు మిగత హొటళ్ళు, రెస్టారెంట్ లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించిన వారు మళ్ళీ అదే నాసిరకం పదార్థాలు వండుతు ప్రజలకు వడ్డీస్తున్నారు.

**స్వీట్ హౌస్ లది అదే దారి..**

పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వీట్ హౌస్ లలో నాణ్యత లేని స్వీట్లు, తినుబండరాలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. స్వీట్ హౌస్ లలో నిల్వ ఉంచిన పదార్థాలు అమ్ముతున్నారానే ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. గులాబ్ జామ్, లడ్డులు, మైసూర్ పాక్ లతో పాటు ఇతర తియ్యటి పదార్థాలు కాలం చెల్లినవి విక్రాయిస్తున్నారు. ఆహార పదార్థాల తనిఖీ అధికారుల పర్యవేక్షణ కొరవడడం తో అక్రమ వ్యాపారులకు వరంగా మారింది.

**హొటళ్లలో జాడలేని శుభ్రత**

పట్టణ పరిధిలోని హొటళ్ళు, రెస్టారెంట్ లలో వంటలకు వాడుతున్న పాత్రలు, గ్లాసులు తూతూ మంత్రంగా శుభ్రం చేసి మళ్లీ వాటినే వాడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హొటళ్ల లో వంట గదులు పరిశుభ్రంగా ఉండడం లేదు. అలాగే వంట పాత్రలు శుభ్రం చేసే ప్రత్యేక గదులు మచ్చు కైనా కనిపించడం లేదు. కొన్ని హొటళ్ళు, రెస్టారెంట్ లలో మాంసాహార పదార్థాలు రోజుల కొద్ది నిల్వ ఉంచడం తో అవి కుళ్లిపోయి దుర్వాసన వస్తున్నాయి.ఆయిన ఆ మాంసానికే ప్రత్యేక మసాలాలు దాట్టించి నూనెలో వేయించి ప్రజలకు అంటాగట్టి సొమ్ము చేసుకుంటున్నారు. నిల్వ ఉంచిన మాంసం తెలియక తిన్న వారు రోగాల బారిన పడి విలలాడుతున్నారు.

**హొటళ్లు శుభ్రత పాటించాలి**

**- సోమిడి కైలాస్ పతి -మెట్ పల్లి**



పట్టణంలోని హొటళ్లు శుభ్రత లేకపోవడంతో అక్కడ భోజనం చేసిన ప్రజలు అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రుల చుట్టు తిరుగుతున్నారు. అధికారులు ప్రతి రోజు తనిఖీలు చేపట్టి హొటళ్లు శుభ్రత పాటించేలా చూడాలి

**హొటళ్లు, రెస్టారెంట్‌లు ప్రతి రోజు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలి**

**జగదీశ్వర్ గౌడ్ -మెట్ పల్లి బికమిషనర్**



పట్టణ పరిధిలోని హొటళ్లు, రెస్టారెంట్ లు, స్వీట్ హౌస్ లు ప్రతి రోజు తాజా పదార్థాలు ప్రజలకు అందివాలి. అలాగే శుభ్రతకు ప్రాధాన్యత నివ్వాలి.ప్రజలు ఆహార పదార్థాల నాణ్యత పైన అనుమానం వస్తే వెంటనే తమ మున్సిపల్ సిబ్బంది కి పిర్యాదు చేస్తే హొటళ్లు, రెస్టారెంట్ లపై దాదులు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు హొటళ్లు, రెస్టారెంట్ లు, స్వీట్ హౌస్ లపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# జీవన్ రెడ్డి గారు..... మా రోజులు వస్తాయి గుర్తుపెట్టుకోండి

**- ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత**

**సూర్య, మెట్ పల్లి**

జీవన్ రెడ్డి గారు మా రోజులు వస్తాయి, ప్రజలు మావెంట వస్తారు గుర్తుపెట్టుకోండి అని ఎమ్మెల్సి కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం మెట్ పల్లి పట్టణంలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో కలిసి విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు. జగిత్యాల జిల్లా లో ఎమ్మెల్సి జీవన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరిస్తూ బిఆరెస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు నమోద్ చేయిస్తున్నారని పెద్దవారు మీకు ఇది తగదని అన్నారు. అధికారం లోకి వచ్చింది మొదలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బిఆరెస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడానికి ప్రయత్నం చేస్తుంది అన్నారు. అలవి కానీ హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ అభివృద్ధి ని మరిచి బిఆరెస్ నాయకుల వెంట పడే ప్రయత్నం చేస్తోంది అని దీన్ని కార్యకర్తలు తిప్పికోడతారని వారికి అండగ పార్టీ ఉంటుంది అన్నారు. జగిత్యాల జిల్లా అబ్బీపూర్ సర్పంచ్ ను కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆయనను జిల్లా జైలు లో మూలకాత్ ద్వారా కలవడానికి వెళ్తున్నానని తెలిపారు. బిఆరెస్ పార్టీ క్యాడర్ కు నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. పదేళ్ల మన అధికారం లో మనం ఎప్పుడు అధికార దుర్వినియోగం చేయలేదు. కానీ ఎక్కడో మన వల్ల పొరపాటు జరిగి ఉంటుంది. అందుకే ప్రజలు మనకు ప్రతి పక్షం లో ఉండాలని తీర్పు ఇచ్చారు. దాన్ని మనం సమర్థవంతగా పోసిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం నిలధిద్దాం. ఎలాగైనా తెలంగాణ ప్రజలకు లబ్ది జరగడమే మన ధ్యేయం అన్నారు. ప్రజల కోసం చేసే పోరాటం లో ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టిస్తుంది అయిన ముందుకు సాగుదాం అని తెలిపారు. కాంగ్రెస్ చేస్తున్న అన్యాయ అక్రమాలను తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. పదేళ్ల మన పాలన ఎంతో సాఫిగా సాగింది. కానీ ఈ ప్రభుత్వ హయాంలో ఒక ఆడ కూతురు జుట్టు పట్టుకొని ఈడ్చుకేళ్తున్న పోలీసులను చూస్తున్నాం. ఈ ప్రభుత్వం కు ఆడపిల్లలు, రైతులు, విద్యార్థులు, యువకులు ఎవరిని చుడడడం లేదని నీళ్లు ఆడినందుకు రైతు పై కేసులు పెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రానవేణి సుజాత -సత్యనారాయణ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు, యం పి పి మారు సాయిరెడ్డి, సీనియర్ నాయకులు పుల్ల జగన్, దాశరత్ రెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతులతో లాభదాయక సాగు

**- పంటల మార్పిడి విధానంపై విస్తృత అవగాహన కల్పించాలి -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

రైతులు ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ లాభదాయక సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని రైతువేదిక వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం, మల్లారెడ్డి యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కృషి విజ్ఞాన కేంద్రం రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్రాహ్మణపల్లి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఆధునిక సాగు పద్ధతుల స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. పంట మార్పిడి విధానం ప్రోత్సహిస్తూ రైతులు వివిధ రకాల పంటలు సాగు చేయాలని, మార్కెట్ ఉన్న పంటలు, వాటి సాగు విధానాలపై రైతుకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,బ్రాహ్మణపల్లి గ్రామంలో కూరగాయల సాగు బాగా జరుగుతుందని, జిల్లాలోని రైతులకు ఇక్కడి రైతులు ఆదర్శవంతంగా నిలుస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఆధునిక సాగు పద్ధతులను వినియోగించడం వల్ల మన పెట్టుబడి తగ్గి అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని, నూతన సాగు విధానాలపై, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికలను వినియోగించు కుంటూ ఎప్పటికప్పుడు రైతులకు సమగ్ర అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మన జిల్లాలో ఉన్న 3 లక్షల ఎకరాల వ్యవసాయ భూములలో అధికంగా వరి పంట సాగు చేస్తున్నామని, ప్రస్తుతం ఇతర దేశాలు సైతం వరి పంట సాగు చేస్తున్నాయని, మార్కెట్లో వరి డిమాండ్ తగ్గుతుందని, దీని కారణంగా భవిష్యత్తులో వరి ధర లభించడం కష్టమవుతుందని, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ బ్రాహ్మణపల్లి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ప్రధమ శ్రేణి ప్రదర్శన క్షేత్రాన్ని పరిశీలించారు. ఆధునిక సాగు పద్ధతులు వినియోగించడం వల్ల తక్కువ పెట్టుబడితో 20



శాతం అధికంగా పంట దిగుబడి వస్తుందని సంభందిత రైతు ఓదెల రాజు, వ్యవసాయ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ ఏ.శ్రీనివాస్, మల్లారెడ్డి కాలేజ్ అగ్రికల్చర్ డీన్ డాక్టర్ రాజారెడ్డి, ఏ.డి.ఏ శ్రీనాథ్, హెచ్.ఓ. జ్యోతి, సర్పంచ్ మల్లేశం, ఉప సర్పంచ్ ఓదెల రాజు, పంచాయతీ సెక్రటరీ కిరణ్, ఏవో అలివేణి, ఎఫ్.పి.ఓ. ప్రెసిడెంట్ వెంకటేశ్వర్ రావు, మల్లారెడ్డి, కె.వి.కె. సైంటిస్టులు, వెంకన్న, భాస్కర్, కిరణ్, వినోద్, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గల్లీలో ఎవరున్నా సరే ఢిల్లీలో మోదీ ఉండాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

మార్చుకునే సత్తా ఉందన్నారు. కానీ నేటి యువత ఆశించిన స్థాయిలో ఓటు హక్కు నమోదు చేసుకోకపోవడం బాధాకరమన్నారు. నవ యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. 10వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానానికి చేర్చిన మోదీని మళ్లీ ప్రధానిగా ఎన్నుకోవాల్సిన అవసరం యువతపై ఉందన్నారు. మోదీ మళ్లీ ప్రధాని అయితే భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ గా మారడం తథ్యమన్నారు. గురువారం తిమ్మాపూర్ లోని చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో బీజేవైఎం ఆధ్వర్యంలో 'నమో నవ మత్ దాత" (నవ యువ ఓటర్ల సమ్మేళనం) కార్యక్రమాన్ని నిర్వహించారు. వేలాది మంది ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరైన ఈ కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్ష ప్రసారాలను వీరంతా వీక్షించారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈరోజు చాలా గొప్ప రోజు. భారతదేశానికి ప్రాణవాయువుగా భావించే రోజు. అదేమిటో తెలుసా?... జాతీయ ఓటర్ల దినోత్సవం (నేషనల్ ఓటర్స్ డే). భారత దేశ పునాదులు దేనిమీద నిలబడ్డాయి. ప్రజాస్వామ్యమనే పునాది మీద. ఆ ప్రజాస్వామ్యంలో కీలకమైనది ఏది? ఓటు హక్కు. ఈ దేశంలో అంబానీ నుండి ఆమ్ అద్మీ వరకు సమానమైన హక్కు కలిగిన ఉన్నది ఏది? ఓటు మాత్రమే. ఎంత డబ్బున్నోడైనా, లేనోడైనా ఒకే ఓటు ఉంటుంది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాన్యుడికి ఇచ్చిన వజ్రాయుధం ఓటు హక్కు అని అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోండి. మీ వద్దకే అధికారులు వస్తున్నారు. ఓటరుగా నమోదు కండి. నూటికి నూరు శాతం యువత ఓటర్ గా నమోదు చేసుకోవడంతోపాటు ఆ ఓటును వినియోగించుకున్న నాడే ఈ దేశం బాగుపడుతుంది. వారసత్వ రాజకీయాలు, నియంత పోకడలు, అవినీతి అనే పెను తుఫాను ధాటికి విలవిల్లాడుతున్న ప్రజాస్వామ్యాన్ని పదిలంగా నిలబెట్టుకునే సమయం ఆసన్నమైంది. మీలాంటి యువకులంతా ఓటర్ గా నమోదై ఓటును వినియోగించుకుంటేనే అది సాధ్యమైతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కూడా కోరుతున్నా%ా% ఓటర్ కార్డే కదా.. తీసేసినా, డూప్లికేట్ ఉన్నా నష్టమేముందిలే అనే భావనను వీడండి. పాస్ పోర్ట్ కంటే పవర్ ఫుల్ ఓటర్ కార్డు అనే విషయాన్ని మరవొద్దు. పాస్ పోర్టు ఉంటే విదేశాలకు మాత్రమే వెళ్లొచ్చు. కానీ ఓటర్ కార్డు ఉంటే ఈ దేశం తలరాతనే మార్చవచ్చనే విషయాన్ని అర్థం చేసుకోండని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు ఇప్పట్లో సాధ్యం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. ఎప్పటికప్పుడు సర్పంచుల బిల్లులు చెల్లిస్తే ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి ఉండేది కాదని చెప్పారు. జీతాలు పింఛన్లు చెల్లించడానికి కూడా అక్కడ ఏమీ లేదన్నారు. ఉద్యోగులకు ప్రతినెలా 5లోపు జీతాలు, పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుం టున్నట్లు సీతక్క వివరించారు. ఎక్కడ కూడా ప్రభుత్వ ఆస్తులు, నిధులను కట్టడాలకు తమ సొంత అవసరాలకు వృధాగా ఖర్చు చేయడం లేదని అన్నారు. ప్రజల సంక్షేమం కోసమే నిధులను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని సీతక్క స్పష్టం చేశారు. సర్పంచుల బిల్లులు వెంటనే చెల్లించాలని గత ప్రతిపక్షంలో అసెంబ్లీలో తాము మాట్లాడామని సీతక్క తెలిపారు. అయినా సర్పంచ్‌లను ఒక్క రూపాయి కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించలేదని ఆరోపించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని చెప్పారు. ఈ విషయంపై కూడా గులాబీ పార్టీ నేతలు రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలని సీతక్క కోరారు. సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఎప్పటికప్పుడు సర్పంచుల బిల్లులు చెల్లిస్తే ఇలాంటి ఇబ్బంది ఉండేది కాదు. ఉద్యోగులకు ప్రతినెల 5 లోగా జీతాలు, పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల సంక్షేమం కోసం నిధులను వెచ్చిస్తున్నాం. సర్పంచ్ ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాం. సర్పంచుల బిల్లులు వెంటనే చెల్లించాలని గత ప్రతిపక్షంలో మాట్లాడాం. అయినా బీఆర్ఎస్ సర్కార్ సర్పంచ్‌లకు రూపాయి కూడా చెల్లించలేదన్నారు.

# ప్రజాస్వామ్యంను కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి -ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది- బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధితో కూడిన సుస్థిర ప్రజాస్వామ్యాన్ని ఒక్క ఓటుతొనే సాధించుకోగలమని, అలాంటి ఓటింగ్ డే ను మనందరం పండుగల నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనదేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసారని, అలాంటి దేశ అభివృద్దిని ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల చేత, ప్రజల కొరకు పరిపాలనను నడిపే వ్యక్తిని చట్టబద్ధంగా ఓటు హక్కు ద్వారా ఎన్నుకోవడంలో అందరు ముందుండాలని అన్నారు. ఓటు నైతిక విలువలతో కూడినదని, దానిని ప్రలోభా లకు,స్వలాభాల కొరకు వినియోగించుకోకుడదని అన్నారు. జిల్లాలో అర్హులైన వారందరు తమఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా విస్తృతంగా స్వీప్ అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ల కొరకు హెూం ఓటింగ్ విదానాన్ని జిల్లాలో విజయ వంతంగా నిర్వహించడం



జరిగిందని, కొన్ని చోట్ల ఓటర్లలో చైతన్యం కొరకు, వికలాంగులు తమకు కల్పించిన హెూమ్ హెూటింగ్ ను సద్వినియోగం చేసుకోకుండా స్వయంగా పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయడానికే అసక్తి చూపారని తెలిపారు. జిల్లాలో మొత్తం 10,64,129 మంది ఓటర్లు ఉండగా అందులో మొదటి సారి ఓటుహక్కును వినియోగిం చుకున్నవారు 44,434, దివ్యాంగులు 23804 మంది ఉన్నారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో పోస్టల్ బ్యాలేట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడంలో జిల్లా 2వ స్థానంలో నిలిచిందని, 100శాతం థర్డ్ జండర్ల ఓటింగ్ జరిగిందని పేర్కొన్నారు. పోలింగ్ నాడు ఓటువేసిన ఓటరు ఎడమచేతి చూపుడు వేలుకు వేసే సిరా భారతదేశంలో తయారవుతుంది దీనిని ఇతర దేశాలు కూడా మనదగ్గర నుండే తీసుకు%శీ%టాయని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, భారతరాజ్యాంగం ద్వారా కల్పించబడిన ఓటుహక్కును ఎవరు ప్రలోబాలకు, వర్ణ బేషజాలకు తావులేకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటుహక్కును సద్వినియెగం చేసుకోవడానికి ప్రభుత్వం తరపున అన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. గతం లో జరిగిన అసెంబ్లి ఎన్నిక లలో కరీంనగర్ అర్బన్ లో ఓటింగ్ శాతం తక్కువగా నమోద్తె %శీ%దని, వచ్చే ఎన్నికలలో ఓటర్లందరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోని జిల్లాను ముందంజలో నిలబెడదామని అందరు ప్రతిజ్ఞచేయాలని పిలుపు నిచ్చారు. ఓటు వేసేటప్పుడు ఆలోచించి వేసి అర్హులైన వారిని ఎన్నుకోవాలని అన్నారు. స్వేచ్ఛగా, బాధ్యతగా ఓటు వేయాలన్నారు.చివరగా సీనియర్ సిటిజన్ లను, వికలాంగులను సత్కరించి నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేశారు. థర్డ్ జండర్లను, ఎన్నికలలో అత్యుత్తమ సేవలను అందించిన తహసీల్దార్లు, కలెక్టరేట్ సిబ్బందికి ప్రశంసాప త్రాలను అందజేశారు. అనంతరం అదనపు కలెక్టర్ ఓటు ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్య్ర కమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, టౌన్ ఎసిపి నరేందర్, డిడబ్ల్యుఓ సరస్వతి, ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ స్వరుపారాణి, ఏ ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**

మండలంలోని ఆర్నకొండ గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామెర విద్యాసాగర్ రెడ్డి, ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఉపసర్పంచ్ మొగిలి సమ్మయ్య, వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరు మహేష్, మావురపు రాములు,ఎల్లాల ఆదిరెడ్డి, జక్కుల అనిల్ కుమార్, గంగారాం, రాజమౌళి, సోమిడి శ్రీనివాస్, జనార్ధన్, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రాపెల్లి ఐలయ్య, చిలుముల స్వప్న, ఇరుకుల్ల సంతోష్, మొగిలి రమేష్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఓటు ద్వారా కాపాడాలి

**౨ ఆర్డీవో రాజు**

**సూర్య, హుజురాబాద్**

మన దేశంలోని ప్రతి పౌరుడు ప్రజాస్వామ్య పరిరక్షణ కాపాడడం కోసం ఓటు హక్కు ఉన్న ప్రతి వ్యక్తి ఓటు వేయాలని హుజురాబాద్ ఆర్డీవో ఎస్. రాజు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలో 17వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు వినియోగించుకోవడమే పౌరుని కర్తవ్యం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత ప్రాముఖ్యమైనవని, ప్రజల అభిప్రాయాన్ని ఓటు ద్వారా తీర్పు చెప్పే పద్ధతి మనదేశంలో ఉందని, అది ఎంతో మంచి సంప్రదాయం అని అన్నారు. ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాపాడాలని అన్నారు. తమ అభిప్రాయాలను ఎన్నికల సమయంలో స్వేచ్ఛ, నిష్పక్షపాత, ప్రశాంతమైన ఎన్నికల్లో ఓటు ద్వారా తమ బాధ్యతను నెరవేర్చాలని అన్నారు. జాతి, కులం, మతం, వర్గం, భాష అనే ఎటువంటి ఒత్తిడిల కు మనం ప్రభావితం కాకుండా ఉండాలని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ గా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్, ఎంపీఓ వేముల సురేందర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సుగుణ, అధ్యాపకులు తులసీదాస్, కె. మురళి, వాసుదేవరావు, వనమాల, రజిని, రేణుక, వెంకటరమణ, కొండ రాజశేఖర్, పున్నం చందర్, ఆర్ఐ రంజిత్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ సతీష్ కుమార్, కోటోజు జ్యోతి రాణి, పలువురు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**- చెల్పూర్ లో...**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో గురువారం జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్, ఎస్ఐ రాజు గౌడ్, చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధుకర్, కార్యదర్శి రాజేందర్, మధు, రాజేందర్, అంజలి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మన ఓటుతో దేశ దిశా దశ, భవిష్యత్తు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

నేటి యువత ఆలోచన విధానం మారుతుందని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, మన ఓటు దేశ దిశా దశ భవిష్యత్తు నిర్ణయిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ లో నవ యువ ఓటర్ల సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ భవిష్యత్తు కోసం యువత ఆలోచన చేయాలని, యువత కోసం ఆలోచన చేసే ప్రభుత్వం కేంద్రంలో ఉందని అన్నారు. భారత దేశ దిశా దశ భవిష్యత్తును మార్చే శక్తి యువతకు ఉందని, యువ ఓటర్లు చైతన్యవంతంతో ఆలోచన చేసి, ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు. నేటి యువత ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండి మంచి నాయకున్ని, ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన అన్నారు. ముఖ్యంగా నవ యువత ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా జాతీయ ఓటర్ల దినోత్సవం అంటే ప్రజాస్వామ్యమనే పునాదని, ఆ ప్రజాస్వామ్యంలో కీలకమైనది ఓటు హక్కు అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. నూటికి నూరు



శాతం యువత ఓటర్ గా నమోదు చేసుకోవడంతో పాటు ఆ ఓటును వినియోగించుకున్న నాడే ఈ దేశం బాగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పైళ్ల వెంకట్ రెడ్డి, బిజెవైఎం నాయకులు సింగిరాల రామరాజు, హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్, బిజెపి నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, సబ్బని రమేష్, మర్రి రవీందర్, తూర్పటి రాజు, ముప్పు మహేష్, రాసమల్ల వేణు, బిజెవైఎం అధ్యక్షుడు నరెడ్ల చైతన్య రెడ్డి, బండి సాయికృష్ణ, దేవా గౌడ్, అశోక్, బంటు నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీ పై మరోసారి బిఆర్ఎస్ జెండా

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి .**

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట లోని మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చేసి దేశంలోనే నెంబర్ వన్ చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు కళ్యాణ లక్ష్మి రైతు బీమా దళిత బంధు లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప నాయకుడు అని అన్నారు. భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలోని మునిసిపాలిటీలకు అభివృద్ధిలో భాగంగా అనేక బహుమతులు కూడా వచ్చేలా కెసిఆర్ కృషి చేశారని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధి విషయంలో కూడా దేశంలోనే తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో అవిశ్వాసానికి కూడా ఒకరిద్దరూ కారణమయ్యారని, అయినప్పటికీ కౌన్సిలర్లంతా ఏకతాటిపై ఉండి అవిశ్వాసం వీగేలా చేశారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి జమ్మికుంట మున్సిపాలిటీపై జెండా ఎగురవేసేందుకు గర్వంగా ఉందన్నారు. అవిశ్వాసం వీగడానికి సహకరించిన 28 మంది



కౌన్సిలర్లకు తాను ఎప్పటికీ అండగా ఉంటానని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇలాంటి కార్యక్రమాలు మానుకొని ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నెరవేర్చడం కోసం దృష్టి సారించాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రజలంతా ఈ నెల నుంచి కరెంట్ బిల్లు కట్టవద్దని అన్నారు. 200 యూనిట్ల లోపు ఉన్న వారెవరు కరెంట్ బిల్లు కట్టడం అవసరం లేదని ముఖ్యమంత్రి తో పాటు వారి మంత్రి కూడా స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. ఎవరైనా కరెంటు బిల్లు కట్టాల్సిందేనని వేధిస్తే వారికి ముఖ్యమంత్రితోపాటు మంత్రి చెప్పిన వీడియోను చూపించాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా డిసెంబర్ 9 తేదీని రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, రైతులంతా రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే రుణమాఫీ చేయాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని కెసిఆర్ ని ప్రజల నుంచి దూరం చేయాలని పిచ్చి ఆలోచనలతో కెసిఆర్ పేరును బోర్డులు, గోడల మీద నుంచి తొలగించినంత మాత్రాన ప్రజల గుండెలో నుంచి తొలగించలేరని అన్నారు. రైతులు రైతుబంధు ఇంకా పడలేదని తమ ఆవేదన వ్యక్తం చేస్తుంటే బాధ్యత కలిగిన హెూదాలో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతులను చెప్పుతో కొడతనని అనడం బాధాకరమని అన్నారు. ఎంతోమంది రైతులు ఓటు వేస్తేనే తాను గెలిచిన విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలన యావత్తు తెలంగాణ రైతులతో పాటు ప్రజలు గమనిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో తగిన గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఇల్లంతకుంట ఎంపీపీ పావని వెంకటేష్, వీణవంక ఎంపీపీ రేణుక తిరుపతిరెడ్డి, జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలినేని సత్యనారాయణ రావులతో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### - అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీ షర్ట్‌లు పంపిణీ

**సూర్య-పెద్దపల్లి రూరల్**

విద్య ద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చుని, మన జీవన విధానంలో మార్పు సాధ్యమవుతుందని, సమాజంలో గౌరవప్రదమైన స్థాయికి చేరుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో టీషర్ట్ లను విద్యార్థులకు కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి మనిషికి విద్య చాలా అవసరమని, మన జీవితాన్ని స్వతంత్రంగా ఇతరులపై ఆధారపడకుండా జీవించాలంటే కూడా కనీస విద్య చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న గొప్ప వ్యక్తులంతా ఒకానొక సమయంలో పేదరికంలో ఉన్న వారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ప్రస్తుతం జీవితంలో గొప్ప స్థాయికి చేరుకున్నారని, వారిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. విద్య ద్వారా మాత్రమే మన జీవనవిధానం లో మార్పు సాధ్య మవుతుందని, విద్య ద్వారా నేటి బాలలే రేపటి సమాజంలో డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపిఎస్, అధికారులు, శాస్త్రవేత్తలు వంటి గొప్ప స్థానాలకు చేరుకుంటారని అన్నారు. జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులకు అవసరమైన సహాయ,



సహకారాలు అందించేం దుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2006-2007 బ్యాచ్ విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. జీవితంలో వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో అడిగి తెలుసుకు న్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉండటం చాలా ముఖ్యమని, వ్యాపారం చేయాలనే ఆలోచన ఉంటే స్వశక్తి సంఘాల ద్వారా అవసరమైన రుణం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులతో, పూర్వ విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నా మని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్లంపై మంచి పట్టు ఉండే విధంగా పాఠశాలలో ప్రతి రోజూ కొంత సమయం ఆంగ్ల భాషకు సంబంధించిన మెటీరియల్ టీవీ ద్వారా పిల్లలకు ప్రదర్శిస్తున్నామనీ అన్నారు. లంచ్ అండ్ లెర్న్ బుధవారం కార్యక్రమం ద్వారా జిల్లా అధికారులచే ప్రతి బుధవారం పాఠశాలలను సందర్శించి పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత పెంచే విధంగా కార్యాచరణ చేపట్టామని అన్నారు. పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థులు ప్రతి రోజూ కొంత సమయం క్రీడలలో పాల్గొనేలా పాఠశాలలకు అవసరమైన క్రీడా పరికరాలు అందించేందుకు ప్రణాళికలు రూపొంది స్తామని అన్నారు. 10వ తరగతి పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ చేసి ఉపాధ్యాయులచే ప్రతి రోజూ ఉదయం వేకప్ కాల్స్ ద్వారా పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా చూస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ చంద్రమౌళి, మండల విద్యా శాఖ అధికారి పి.సురేందర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం, పాఠశాల ఇంచార్జీ రామేశ్వర్, అప్పన్నపేట గ్రామ సర్పంచ్ స్వరూప, పూర్వ విద్యార్థులు, సఖి కేంద్రం సిబ్బంది, డి.హెచ్.ఈ.డబ్ల్యూ. కో ఆర్డినేటర్ దయా అరుణ, ఫైనాన్స్ లిటరసీ స్పెషలిస్ట్ ఎస్.సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో గణంగా నిర్వహించిన జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో 14వ జాతీయ ఓటర్ దినోత్సవంను పురస్కరించుకొని మండలం లోని అన్నీ పోలింగ్ కేంద్రాల్లో, గ్రామాల్లో గణంగా జాతీయ ఓటురు దినోత్సవం నిర్వహించటం జరిగినది. కమాన్ పూర్ మండల కేంద్రంలో విద్యార్థులు, ఓటర్ల చే భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌక్ వద్ద మానవహారం చేపట్టి ఓటర్లచే ఓటర్ ప్రతిజ్ఞ భారత దేశ పౌరులుగా ఓటర్లు ప్రజసౌమ్యం పై విశ్వాసం తో దేశ ప్రజసౌమ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెట్టాలని మతం, జాతి, కులం,వర్గం భాష లేదా ఏటువంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి అని ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించటం జరిగినది. ఓటు అనే వజ్రాయుధం తో ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని తహశీల్దార్ వంగల మోహన్ రెడ్డి కోరారు. మరియు మండలం లోని అన్నీ గ్రామాల్లో, పోలింగ్ కేంద్రాల్లో రంగవల్లులతో (ముగ్గులతో) అలకరించి ర్యాలీలు నిర్వహించి ఓటర్లచే ప్రతిజ్ఞ చేపించినారు. ఇట్టి కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండల కేంద్రం నందు నిర్వహించిన కార్యక్రమం లో తహశీల్దార్ వంగల మోహన్ రెడ్డి తో పాటు మండల విధ్యాదికారి పల్లెపాటి సంపత్ రావు, కమాన్ పూర్ గ్రామ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి శేషయ్య సూరి , ఉప తహశీల్దార్ సుదాటి కోటేశ్వర్ రావు, మండల గిర్దావర్ సంధాని, బూత్ స్థాయి అధికారులు, ఓటర్లు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నరసింహా స్వామికి అభిషేక పూజలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పుష్య పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని దేవునిపల్లి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అర్చకులు కొండపాక శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో లక్ష్మీ నృసింహస్వామి వారికి, అమ్మవారికి పంచామృత అభిషేకాలు, నూతన వెండి వస్తువులతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట అర్చకులు లక్ష్మీనారాయణ ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది

### - మంథని ఆర్డీఓ హనుమా నాయక్

**సూర్య, మంథని**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనదని మంథని ఆర్డీఓ హనుమా నాయక్ పేర్కొన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మంథని పట్టణంలో ఆర్డిఓ హనుమ నాయక్ అధ్యక్షతన పలు పాఠశాలల విద్యార్థులచే, కార్యాలయ సిబ్బందిచే ఘనంగా ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మొదటగా బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆర్డీవో హనుమా నాయక్ ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి గాంధీ చౌక్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. తదుపరి అంబేద్కర్ చౌక్ వద్ద విద్యార్థుల చేత మానవహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. తిరిగి బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటు హక్కును వినియోగించుకున్నటువంటి సీనియర్ సిటిజన్స్ ను, మొట్టమొదటి సారిగా ఓటరుగా నమోదై, ఓటు వేసిన యువ ఓటర్లను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమా నాయక్ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశం ప్రపంచ దేశాలలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, గతంలో ఓటు హక్కు వయోపరిమితి 21 సంవత్సరాలు ఉండేదని, తదుపరి కాలంలో 18 సంవత్సరాలకు చేశారని ఆయన వివరించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంథని నియోజకవర్గంలో 82% ఓటింగ్ జరిగిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనైనా 100% ఓటింగ్ జరగాలని ఆయన సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని, ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణం ఏర్పాటవుతుందని, కావున ప్రతీ పౌరుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని తహసిల్దార్ డి.రాజయ్య, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ తూము రవీందర్, నాయబ్ తహసిల్దార్ ఎలక్షన్ ఠాకూర్ సంతోష్ సింగ్, నాయబ్ తహసిల్దార్ ఎస్.గిరి, మండల గిర్దావర్లు వెంకట రాజు, త్రివేణి, ఆర్డిఒ మరియు తహసిల్దారు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, యాజమాన్యం, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, బూతు లెవెల్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులకు కంటి పరీక్షలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తుర్కలమద్దికుంట జడ్పీ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదోవ తరగతి విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో నేత్రవైద్య సహాయకులు లయన్ అబ్దుల్ వాసే కంటి పరీక్షలు నిర్వహించారని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని 24 మంది పదోవ తరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా,ఇద్దరికి(02) దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. విద్యార్థులు ఎప్పటి కప్పుడు కంటి పరీక్షలు చేసుకొని చూపు తగ్గకుండా జాగ్రత్త పడాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయప్రద సంజీవ్ రెడ్డి,వార్డు సభ్యులు తాజుద్దీన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోకకళ్యాణార్థమై సుందరకాండ పారాయణం

**సూర్య, మంథని**



మంథని మున్సిపల్ పరిధిలో లోక కళ్యాణార్థమై సుందరకాండ పారాయణం నిర్వహిస్తున్నట్లు భలవీర హనుమాన్ దేవాలయ కమిటీ నాయకులు ఓదెలు, శ్రీనివాస్, రాజయ్య, మోహన్, సతీష్ లు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంథని పట్టణంలోని బోయిన్ పేట(గొల్ల గూడెం)లో గల భలవీర హనుమాన్ దేవాలయంలో వచ్చే నెల 2 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు గణపతి పూజ, మాతృక అఖండ దీపారాధన, సుందరకాండ పారాయణం, హవనం, మన్యుసూక్త జపం, అష్టోత్తర శత, కలశ స్నపనం, హెూమం, మహా అన్నదానం, ఇత్యాధి కార్యక్రమాలు మంథని వేద బ్రాహ్మణ పండితులు, బ్రహ్మశ్రీ నల్లగొండ మదనగోపాల్ శర్మ, బ్రహ్మశ్రీ దుద్దిళ్ళ మారుతి శర్మలచే నిర్వహించబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు. దైవ కార్యక్రమంలో దాతలు ఎవరైనా ఉంటే దేవాలయ కమిటీ నిర్వాహకులను సంప్రదించ వలసిందిగా వారు కోరారు.

## ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు భారీ ర్యాలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగిరి తహసిల్ కార్యాలయం, మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఆవరణలో ర్యాలీని ప్రిన్స్ పాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కళాశాలలో ప్రారంభమైన ర్యాలీ జిఎం కార్యాలయం వరకు కొనసాగింది. విద్యార్థులు ప్లకార్డులు పట్టుకొని, నినదిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. జిఎం కార్యాలయం సర్కిల్ వద్ద మానవహరంగా ఏర్పడి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అర్హత ఉండి ఓటు లేని వారు ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటింగ్ లో నిజాయితీగా పాల్గోనాలని ప్రిన్స్ పాల్ శ్రీధర్‌రెడ్డి, తహసిల్దార్ రాంచందర్రావ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఆర్ దుర్గారావ్, సివిల్, సిఎస్ఇ విభాగాల అధిపతులు శ్రీనివాసులు, రాంనరేష్, డిఇఇ సతీష్, ఆఫీసు సూపరింటెండ్ రవి కుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, డిప్యూటీ తహసిల్దార్ రాకేశ్, పిడి పింగిళి కృష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ సదానందం, అధ్యాపకులు, ఉద్యోగులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండలం లక్కారం గ్రామంలో కంప మోహన్ - దేవలత దంపతుల కూతురు నూతన వస్త్ర అలంకారం కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, మచ్చుపేట సర్పంచ్ మేడగోని సతీష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు గోడేటి హరీష్, సీనియర్ నాయకులు దశరథం రాంబాబు, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, మాదాసి రాజయ్య, దేవరకొండ నాగరాజు, ఐటం రాజు, గాదనవేణ కుమార్ యాదవ్, శ్రీనివాస్, ఓంకార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకర ప్రజాస్వామ్య నిర్మాణానికి ఒక్కటవుదాం

## - జాతీయ ఓటరు దినోత్సవంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

**02 సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఆరోగ్యకర ప్రజాస్వామ్య నిర్మాణానికి ఒక్కటవుదామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా సమీకృత కార్యాలయాల సముదాయం ఆవరణలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది తో కలిసి కలెక్టర్ గురువారం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులను అభినందించారు. ఎన్నికల ప్రక్రియ



నిరంతరం ఉంటుందని, నిజాయితీగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు నిరంతరం ప్రజలతో మమేకం అవుతారని, ఈ సందర్భంగా యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా, ఓటు వేసేలా ప్రోతహించాలని పిలుపు నిచ్చారు.

**-సీనియర్ ఓటర్లకు సన్మానం.**

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సమీకృత కార్యాలయాల సముదాయంలో సీనియర్ ఓటర్లను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి సన్మానించారు. అలాగే పలువురు నూతన ఓటు హక్కు నమోదు చేసుకున్న వారికి ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో సిరిసిల్ల ఆర్డీఓ ఆనంద్ కుమార్, ఎస్డీసీ గంగయ్య, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్‌కి ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని రాజన్న సిరిసిల్ల జిలాల్లో అదనపు ఎస్పీ గా విధులు నిర్వర్తిస్తున్న డి. చంద్రయ్య భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ కి ఎంపిక చేసినట్లుగా గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు అదనపు ఎస్పీ డి.చంద్రయ్య ఎంపికావడంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు ఎస్పీకి అభినందనలు తెలియజేశారు. ప్రెసిడెంట్ పోలీస్ మెడల్‌కు ఎంపికైన డి. చంద్రయ్య 1991 సంవత్సరంలో ఎస్.ఐ గా పోలీస్ శాఖలో చేరి శిక్షణ అనంతరం ఎస్.ఐగా కొత్తగూడ పోలీస్ స్టేషన్ వరంగల్ లో భాధ్యతలు చేపట్టి, వరంగల్ లో పలు పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించారు.అనంతరం 2007 సంవత్సరంలో ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించి ఇన్స్పెక్టర్ గా వరంగల్, ఆదిలాబాద్,ఖమ్మం జిల్లాలో తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పని చేసారు.2017 సంవత్సరం లో డిఎస్పీ గా పదవి బాధ్యతలు స్వీకరించి రామగుండం కమిషనరేట్ లో క్రైమ్ ఏ సి పి గా, హన్మకొండ, సైబరాబాద్ లలో ఏసీపీ క్యాడర్ లో ముఖ్య బ్యాధ్యతలుఅందించారు.అనంతరం కరీంనగర్ పోలీస్ ట్రేనింగ్ కళాశాలలో పని చేసారు.అదే సమయంలో 2021 సంవత్సరంలో అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించి గత రెండు సంవత్సరాలు గా జిల్లాలో విధులు నిరహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను సేవ పథకం, ఉత్తమ సేవ పథకాలతో అందించడం జరిగింది.34 సంవత్సరాల సుదీర్ఘ సేవలను గుర్తించి భారత ప్రభుత్వం ప్రెసిడెంట్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ మెడల్ కి గణతంత్ర వేడుకలను పురస్కరించుకోని ఎంపిక చేసింది.

## క్రీడలతో ఉల్లాసం.. ఉత్సాహం

### - కలెక్టర్ అనురాగ్ జయంతి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నిరంతరం విధి నిర్వహణలో బిజీ బిజీగా ఉండే అధికారులలో క్రీడలు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయని కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారుల అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అధికారుల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. క్యారం, చెస్ పోటీలను తిలకించారు. పోటీలను చేపట్టిన "డోర్స్' అధ్యక్షుడు, జిల్లా రవాణా శాఖ అధికారి కొండల్ రావును అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అధికారులకు క్రీడలు ప్రతీ మూడు, ఆరు నెలలకు ఒక్కసారి నిర్వహించేందుకు కృషి చేయాలని సూచించారు. మరోసారి పోటీల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఆడేలా చూద్దామని కలెక్టర్ వివరించారు. పోటీల్లో అదనపు కలెక్టర్లు ఖీమ్యానాయక్, పూజారి గౌతమి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన నూర్ భాషా సంఘ సభ్యులు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి నూర్ భాషా సంఘ భవనము కొరకు నిధులు కావాలని కోరారు. ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేకి నూర్ భాషా సంఘం ధన్యవాదాలు తెలిపారు. ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ హుస్సేన్, హైమద్ హుస్సేన్, ఎండి గఫూర్, రఫీ, ఇస్మాయిల్, రహీం, హాకిం, అజిత్, లతీఫ్, గౌషత్, ఆఫ్రిద్, మొయినుద్దీన్ ఉన్నారు.

## మంత్రికి వినతి పత్రం అందజేత

### - జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ కుస రవీందర్

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలము, వరదవెల్లి గ్రామములో స్వయంబుగా వెలసిన దత్తాత్రేయ స్వామి దేవాలయ అభివృద్ధి రవాణా సౌకర్యము గూర్చి మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశంలో రాహుశయన దత్తాత్రేయ స్వామి 500 సరాల క్రితం శ్రీ వెంకట అవదూత ఘోర తపస్సు చేయగా స్వయంబు దత్తాత్రేయ స్వామి గా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలము, వరదవెల్లి గ్రామములో స్వయంబుగా వెలసినారు.ఎన్నో సంవత్సరాల నుండి పూజ కార్యక్రమములు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా ప్రక్కన మహారాష్ట్ర, కర్ణాటక నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది భక్తులు వస్తుంటారు.పూజలు చేసేవారు ఇట్టి దత్తాత్రేయ స్వామి దేవాలయము మిడ్ మానేరు డ్యామ్ లో మునిగిపోయినది.అప్పటి నుండి పూజ కార్యక్రమములు రోజు నిర్వహించడం లేదు.కేవలం దత్తాత్రేయ జయంతి రోజు మాత్రమే పడవలలో వెళ్ళి పూజలు చేస్తున్నారు.ఇట్టి దత్తాత్రేయ స్వామి దేవాలయము చుట్టూ నీరు ఉండి ఎంతో ఆహ్లాదంగా ఉంటుంది. దాదాపు పైన 20 ఎకరముల భూమి ఉంటుంది. దేవాలయము టూరిజం శాఖ ద్వారా దేవాలయము అభివృద్ధి, బ్రిడ్జి నిర్మాణము చేయగలరని ప్రార్థిస్తున్నాము. ఈ కార్యక్రమంలో కొండం సతీష్ రెడ్డి,కొనుకటి సూర్యకాంత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటపాటలతో ఉల్లాసంగా గడిపిన సీనియర్ సిటిజన్స్

**సూర్య సిరిసిల్ల టౌన్**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఆటపాటల పోటీలు నేటితో ముగిసాయి. చేపూరి బుచ్చయ్య అధ్యక్షతన డాక్టర్ జనపాల శంకరయ్య రాష్ట్ర కార్యదర్శి,జిల్లా కార్యదర్శి, కార్యనిర్వహణలో దొంత దేవదాస్ పర్యవేక్షణలో రామానుజమ్మ న్యాయ నిర్ణీతగా క్యారం బోర్డు, పాటల్నుచదరంగం,నవ్వులాట,మొదలైన ఆటలు మహిళలు,పురుషులు ఆసక్తితో పాల్గొన్నారు. డాక్టర్ జనపాల శంకరయ్య మాట్లాడుతూ సీనియ ర్ సిటి జనులందరూ ఐక్యతతో ముందుకు సాగాల ని గతం లో కలెక్టర్ కు డే కేర్ సెంటర్ కోసం వినతి పత్రం అంద జేశామనీ,మరోసారి గుర్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.రెండు రోజుల నుండి ఆటపాటల్లో వయసుతో నిమిత్తం లేకుండా మాన సిక శారీరక ఉల్లాసంతో ముందుకు సాగారని,ఈ కార్యక్రమంలో పాల్గొన్న వయోధికులు%శీ%దరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు.26 జనవరి జెండా వందనం తర్వాత సమా వేశంలో విజేతలు బహు మతులు అందుకోవాలని అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏనుగుల ఎల్లయ్య,తడక శ్రీహరి,సిరిసిల్ల రాజేశ్వరి,గుడ్ల శ్రీధర్,జ్ఞానోభ,వడ్డేపల్లి రామస్వామి సుమారు 40 మంది ఆటల్లో పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ఓటర్ దినోత్సవము

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి మండల కేంద్రము తో పాటు విలాసాగర్, తడగొండ, వెంకట్రావుపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ఓటర్ జాతీయ దినోత్సవం పురస్కరించుకొని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## రాజన్న సేవలో మంత్రి సీతక్క

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర మంత్రి సీతక్క తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు ఆశీర్వచనం అందించగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీర్థప్రసాదలు అందజే శారు. ఆలయ చైర్మన్ ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో ఆమెను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లు మర్యాపూర్వకంగా కలిశారు. ఆలయ ఉద్యోగ సంఘం నాయకులు ఆమెను సన్మానించారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సిరిసిల్ల ఆర్డీవో ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద ఓటర్ అవగాహన ర్యాలీని నిర్వహించారు.పట్టణంలోని పలు కూడళ్ళ గుండ ర్యాలీ సాగింది.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడు తూ 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకు డు ఓటు నమోదు చేసుకోవాలని,రానున్న పార్ల మెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగిం చుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవెల్ శిక్షణ కార్యక్రమానికి తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు..

**సూర్య బోయినపల్లి**



హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖరిగే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణ శిబిరం కి తరలి వెళ్లిన బోయినపల్లి మండల కాంగ్రెస్ నాయకులు..ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్ష్మి పతి గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ముదం శ్రీనివాస్,చంద్రగిరి వెంకటేష్,లాల్ కనుకయ్య ,శ్రీనివాస్, గడ్డం తిరుపతి రెడ్డి ,యువజన కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్, నిమ్మ వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## దత్త సాయి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో గురువారం పౌర్ణమి పురస్కరించుకొని దత్త సాయి ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. పల్లకి సేవ అభిషేకాలు పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం చిలివేరి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై సాయినాధుని ఆశీర్వాదం తీసుకొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

## గవర్నర్ చేతుల మీదుగా సిరిసిల్ల విద్యార్థికి బహుమతి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన విద్యార్థిని జి వైశాలి గురువారం హైదరాబాదులోని జేఎన్ టి యులో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ రాష్ట్ర వేడుకల్లో పద్య రచన పోటీలో ప్రథమ బహుమతి ని గెలుపొం దారు.తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర రాజన్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు.ఈ సందర్భంగా గవర్నర్ కు ధన్యవాదాలు తెలియజేశారు.విద్యార్థినిని పలువురు అభినందించారు.

# కౌన్సిలర్ల గైర్హాజరుతో వీగిన జమ్మికుంట మున్సిపల్ అవిశ్వాస తీర్మానం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం అవిశ్వాస సమావేశం నిర్వహించారు. 28రోజుల ఉత్కంఠకు ఎట్టకేలకు తెర పడింది. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్రావుపై కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య 20మంది సంతకాలతో కూడిన అవిశ్వాస నోటిస్‌ను గత నెల 29న జిల్లా ఉన్నతాధికారులకు అందజేసిన విషయం తెలిసిందె. ఆ సమయంలో ఆయన వెంట 18మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. చైర్మన్ రాజేశ్వర్రావు తన కుమార్తె వివాహ వేడుకలో బిజి బిజిగా ఉన్నారు. అవిశ్వాస నోటిస్ కు ముందు రోజు రాత్రి సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. 28న రాత్రి అవిశ్వాస నోటీస్‌లో సంతకాలు పెట్టిన సభ్యుల ఇళ్లలోకి వెళ్లి తిరిగి చైర్మన్ కు మద్దతుగా సంతకాలు పెట్టించారు. అయినప్పటికి వెనక్కి తగ్గని పొనగంటి మల్లయ్య మరుసటి రోజు అవిశ్వాస నోటీస్ ఉన్నతాధికారులకు అందజేశారు. ఎమ్మెల్యే సైతం సభ్యులను వెంట పెట్టుకోని జిల్లా కలెక్టర్ ను కలిసి ఇరువై మంది సంతకాలు చేసిన పత్రం



అందజేసి, అవతలి వ్యక్తి ఇచ్చిన అవిశ్వాస నోటీస్ లోని సంతకాలు సరైనవి కావని, విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాక మున్సిపాలిటీలో స్థానిక ఎమ్మెల్యే హొదాలో ఎక్స్ అఫీషియో సభ్యుడిగా చేరి టిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుని చేత విప్ గా నియామకం తెచ్చుకున్నారు ఈ నెల 25న సమావేశానికి హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కొద్ది రోజుల క్రితం 30మంది కౌన్సిలర్లకు నోటీస్లు అందజేశారు.

**అవిశ్వాస సమావేశానికి హాజరైన మహిళ కౌన్సిలర్.**

మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరిగిన అవిశ్వాస సమావేశానికి 10వ వార్డు మహిళ కౌన్సిలర్ పొనగంటి విజయ లక్ష్మి ఒక్కరే హాజరయ్యారు. బల నిరూపణకు ముందుగా ఇరువై ఒక్క మంది సభ్యులు హాజరు కావాల్సి ఉంది. ఒక్కరు తగ్గిన అవిశ్వాసం వీగి పోతుంది. పొనగంటి మల్లయ్య క్యాంపులో 16మంది, చైర్మన్ క్యాంపులో 14మంది ఉన్న విషయం తెలిసిందె. చైర్మన్ వర్గం సమావేశానికి దూరంగా ఉంది. దీంతో పొనగంటి మల్లయ్య వర్గీయులు సైతం వచ్చిన ఫలితం లేదని బావించి దూరం ఉన్నారు. మధ్యాహ్నం 1.30గంటల వరకు చూసిన ఇంచార్జ ఎన్నికల అధికారి మహేశ్వర్ అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో భారీ బందోబస్తు ఏర్పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ కార్యాలయ సిబ్బంది సమావేశానికి ఏర్పాటు చేశారు

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో అల్ఫోర్స్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సెలెన్స్



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైని టాట్స్ పాఠశాలలో విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్లో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నేడు ప్రతి విద్యార్థి ఆంగ్ల సంబందిత పోటీ పరీక్షల గురించి తెలుసుకోవల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని, వారికి కావల్సిన అంశాలను, విషయాలను సమగ్రంగా తెలియచేయాలని, ఉత్తమంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఆంగ్లంలో మక్కువ కలిగేలా ప్రోత్సాహకాలను అందించి వివిధ స్థాయిల్లో రాణించే విధంగా ప్రోత్సహం అందించాలని వారు చెప్పారు. ఆంగ్లం ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను సునాయసంగా ఉపయోగించవచ్చని, పలు సంస్థల్లో చాలా సులభంగా నిర్వర్తించగలుగుతామని తెలిపారు. ఆంగ్ల భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండడం వలన ఉపాధి అవకాశాలు అత్యధికంగా ఉండడమే కాకుండా పెద్ద మొత్తం జీతాలతో ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించవచ్చని గుర్తు చేశారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన యస్. ఓ.యఫ్ వారు నిర్వహింపబడిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి బి.శ్రేయాన్స్,1 వ తరగతి, ఎమ్.డి ఆయానుద్దిన్, ఎమ్.డి. ఫరహనుద్దీన్, టి. విఘ్నేశ్వర సాయి, హైమద్, 2 వ తరగతి, తదితర విద్యార్థులు గోల్డ్ మెడల్స్ ఆఫ్ ఎక్సెలెన్స్, ప్రశంసా పత్రాలను గెలుచుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదుచేయాలని ఆకాంక్షించారు. విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోస్టర్లు పాటించని ఓటి సిబ్బంది

## - ప్రైవేటు వ్యక్తులతో ఆపరేషన్ థియేటర్ లో విధులు

**సూర్య జగిత్యాల అర్బన్:**

జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మాత శిశు కేంద్రంలో ఆపరేషన్ థియేటర్ లో పనిచేయాల్సిన టెక్నీషియన్లు ఓటి అసిస్టెంట్లు ఇష్టానుసారంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 వరకు, మరో షిఫ్ట్ లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు , నైట్ షిఫ్ట్ లో రాత్రి 8 గంటల నుండి మరుసటి ఉదయం 8 గంటల వరకు విధులు నిర్వహించాల్సి ఉంటుంది. ఆపరేషన్ థియేటర్ కు సంబంధించిన టెక్నీషియన్లు, అసిస్టెంట్ లు హెడ్ సిస్టర్లు, రోస్టర్ ను అనుసరించకుండా శాఖ నిర్ణయించిన నియమ నిబంధనలను,ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఇష్టానుసారంగా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ ,వారు నియమించుకున్న ఓ ప్రైవేటు వ్యక్తిని విధి నిర్వహణకు ఉంచి వారి సొంత పనుల్లో, ప్రైవేటు ఆసుపత్రి విధుల్లో నిమగ్నం అవుతున్నారని కొంతమంది ఇతర ఆసుపత్రి సిబ్బ ంది ఆరోపిస్తున్నారు. రోస్టర్ సమయ సూచిని ప్రదర్శించే నోటీసు బోర్డు ఖాళీగా ఉండడమే వీరి ఆగడాలకు అదునుగా మారింది. కాలోజీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆదేశానుసారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు



ప్రైవేటు ఆసుపత్రిలో విధులు నిర్వహించరాదని, ఒకవేళ అతిక్రమిస్తే వారిని విధుల నుంచి తొలగిస్తారని ఆదేశించడం జరిగింది. ఇన్ని కఠినమైన నియమ నిబంధనలు ఉన్నప్పటికినీ ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు, అసిస్టెంట్లు ఎవరి ప్రోద్బలంతో విధి నిర్వహణలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇకనైనా మాతా శిశు కేంద్రం ఆస్పత్రి ఉన్నతాధికారులు సంబంధిత సిబ్బందిని విచారించి రోస్టర్ ప్రకారం విధినిర్వహణలో ఉండేటట్లుగా దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఓటు ప్రజాస్వామ్యానికి కీలకం

## - పార్లమెంటు ఎన్నికలను విజయవంతం చేయండి

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అధ్యక్షతన గురువారం రోజున IDOC సమావేశ మందిరంలో జరిగిన ఏర్పాటైన జాతీయ ఓటరు దినోత్సవంలో కలెక్టర్‌తో పాటుగా అదనపు కలెక్టర్ లు బిఎస్ లత, దివాకర, ఆర్డీఓ నర్సింహమూర్తి, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.లక్ష్మీనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు దినోత్సవం ప్రాముఖ్యత, గత శాసనసభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో సమర్ధవంతంగా ఓటరు అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల్లో జిల్లా అధికార యంత్రాంగం కృషిని కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు అభినందించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తో పాటుగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందని వివరించారు. అలాగే, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సైతం జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయ పార్టీలు, మీడియా, వివిధ వర్గాలవారితో పాటు యంగ్ ఓటర్లు సహకరించి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కృషి చేయాలనీ...ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలనీ నోటాను వినియోగించు కోవచ్చునన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్ ఓటర్లను, జిల్లా ఎన్నికల ఐకాన్ లను, స్వీప్ కమిటీ ని, అధికారులను ప్రశంసిస్తూ, మెమెంటోలు అందజేశారు.

# 'ఖని' పవర్ హౌస్ కాలనీలో సులబ్ కాంప్లెక్స్ కబ్జా..!?

## - ఆందోళనలో ప్రజలు, చోద్యం చూస్తున్న అధికారులు

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని పవర్ హౌస్ కాలనీలో 30 ఏళ్ల క్రితం నిర్మించినటువంటి సులబ్ కాంప్లెక్స్ ఇప్పుడు కబ్జాకు గురవుతున్నప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తుండడంతో స్థానిక ప్రజలకు ఏం చేయాలో తోచక అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారు. వివరాలకు వెళ్తే పట్టణంలోని మల్కాపూర్ శివారులో గల సర్వేనెంబర్ 42 లో ఉన్న 30.01 ఎకరాల భూమిని 1994 లో కొంతమంది సమూహంగా ఏర్పడి ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. అయితే ఈ సమయంలో ఈ ప్రాంతం అభివృద్ధి చెంది తమ వ్యాపారం అభివృద్ధి చెందాలనే ఆలోచనతో దాదాపు 10 నుంచి 15 గుంటల భూమిని అప్పటి రియల్ ఎస్టేట్ వ్యాపారులు సులబ్ కాంప్లెక్స్, గ్రామ దేవతలు, ఇతరత్రా వాటికి ఇచ్చినట్లు తెలుస్తోంది. అప్పుడు రామగుండం ప్రాంతం నోటిఫైడ్ ఏరియా గా ఉండడం, ఆ సమయంలో ఎమ్మెల్యే గా ఉన్న మాలెం మల్లేశం సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు వారి కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇచ్చిన భూమిలో సులబ్ కాంప్లెక్స్ నిర్మించారు. అంతేకాకుండా నోటిఫైడ్ ఏరియా నుంచి ఆ స్థలంలో నీటి సౌకర్యం కోసం బోర్ కూడా వేశారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. 30 ఏళ్లలో పవర్ హౌస్ కాలనీలోని భూములకు రెక్కలు రావడంతో.. ఖాళీ స్థలం కనిపిస్తే ఆ స్థలాన్ని కబ్జా చేయడం, ఏదో ఒక డాక్యుమెంట్ ను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకోవడం లాంటివి పరిపాటిగా వస్తున్నాయి. తాజాగా ఈ నెల 15న 30 ఏళ్ల క్రితం నిర్మించిన సులబ్ కాంప్లెక్స్ ను జెసిబి తో ఏకంగా కూల్చివేసిన ఘటన స్థానిక ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. అయితే సులబ్ కాంప్లెక్స్ ఉన్న స్థలానికి అనుకొని ఉన్న స్థల యజమాని ఈ కబ్జాకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సులబ్ కాంప్లెక్స్ నిర్మాణ సమయంలో ఆ స్థలాన్ని దానం చేసినట్టుగాని, సింగరేణి సంస్థకు ఇచ్చినట్టుగాని ఏటువంటి డాక్యుమెంట్ అధికారుల వద్ద లేకపోవడం తో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ అధికారుల వద్ద ఉన్న సులబ్ కాంప్లెక్స్ కు సంబంధించిన పత్రాలను కబ్జాదారులు మాయం చేశారా అనే అనుమానాలను సైతం ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సులబ్ కాంప్లెక్స్ ఉన్న స్థలాన్ని పూర్తిగా చదును చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఇట్టి విషయంపై ప్రశ్నిస్తే అసలు ఇక్కడ సులబ్



కాంప్లెక్స్ లేదు.. నా వద్ద రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ఉంది... అంటూ ప్రజలను దబాయించడంతో వారు పోలీసులను, సింగరేణి, మున్సిపల్ అధికారులను ఆశ్రయించారు. ఐఎన్ టియుసి లీడర్ ను అని చెప్పుకుంటూ, నిన్న మొన్నటి దాకా బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సదరు నాయకుడు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇంకేముంది అధికార పార్టీలో ఉన్న తాను ఏం చేసినా చెల్లుతుంది అనుకున్నాడో ఏమో కానీ ఏకంగా ప్రజల సౌకర్యార్థం 30 ఏళ్ల క్రితం నిర్మించినటువంటి సులబ్ కాంప్లెక్స్ ను కూల్చివేయడం, పైగా ఎవరైనా ఇదేంటి అని అడిగితే అసలు ఇక్కడ సులబ్ కాంప్లెక్సే లేదు, ఇది నా భూమి అంటూ దబాయిస్తుండగా గూగుల్ మ్యాప్ లో మాత్రం సులబ్ కాంప్లెక్స్ ఉన్నట్లు ప్రస్ఫుటంగా కనిపిస్తుండడం కొసమెరుపు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారధి పాత్రికేయులు

## - నవ సమాజ నిర్మాణంలో పాత్రికేయుల పాత్ర కీలకం. ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

ప్రజలకు ప్రభుత్వానికి వారధి గా ప్రజా సమస్యల పరిష్కారానికి సారదులుగా పాత్రికేయులు నిలుస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ పట్టణంలోని వర్తక సంఘ భవనంలో రాయికల్ మండల ప్రెస్ క్లబ్ (జేఏసీ) నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నవ సమాజంలో పాత్రికేయుల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు.పాత్రికేయులతోనే సమాజంలోని అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని అన్నారు.పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రెస్ క్లబ్ భవనం,పాత్రికేయులకు ఇళ్ల స్థలాల మంజూరుకి కృషి చేస్తానన్నారు.జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ



సందర్భంగా రాయికల్ మండలంలో పాత్రికేయ రంగంలో పనిచేసిన సీనియర్ పాత్రికేయులను ఘనంగా సత్కరించారు.అలాగే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పాత్రికేయుడు ముంజ ధర్మపురి కుటుంబానికి రూ.31500 ఆర్థిక సాయాన్ని అందజేశారు.అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ప్రెస్ క్లబ్ జేఏసీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు,ఎంపీపీ లౌవుడియ సంధ్యారాణి,జడ్పీటీసీ జాదవ్ అశ్విని,వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి,సింగిల్ విండో చైర్మన్ మల్లారెడ్డి, తాహాసిల్దార్ ఖయ్యూం,ఎంపీడీవో సంతోష్ కుమార్,ఎస్సై అజయ్,జగిత్యాల జిల్లా, పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, కిషన్ రెడ్డి,రాయికల్ మండల జేఏసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వాసరి రవి,ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్, కోశాధికారి మచ్చ శేఖర్,నాగిరెడ్డి రఘుపతి, చింతకుంట సాయికుమార్,గంగాధరి సురేష్, ఏద్దండి ముత్యపు రాజు రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శంకరయ్య,శ్రీకర్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటరమణ,రవి,రసూల్, విజయ్, లింబాద్రి, గంగాధర్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువత బంగారు భవిష్యత్తుకు మోడీ గ్యారెంటీ

**సూర్య జగిత్యాల టౌన్**



యువత బంగారు భవిష్యత్తుకు మోడీ గ్యారేంటి అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా .బోగ శ్రావణి అన్నారు. గురువారం జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని శుభమస్తు కన్వెన్షన్ హాల్లో "నమో నవ్మద్దత" సమ్మేళనంలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రేంటం జగదీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత అనిల్,జిల్లా మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి కళావతి,జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు ఉమేష్, జిల్లా అధికార ప్రతినిధులు కురుమ రమేష్, అరుణ్ యాదవ్,జగిత్యాల పట్టణ అర్బన్ మండల యువమోర్చా అధ్యక్షులు రవితేజ, అజయ్,జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, జగిత్యాల పట్టణ మహిళ మోర్చా అధ్యక్షురాలు మమత, ఉపాధ్యక్షులు గదాసు రాజేందర్, పవన్ సింగ్, మరియు జగిత్యాల పట్టణ మహిళా మోర్చా నాయకురాలు యువ మోర్చా పదాధికారులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్లు

**సూర్య -కోరుట్ల**



హైదరాబాద్‌లోని ఎల్ బి స్టేడియంలో ఏర్పాటు చేసిన బూత్ లెవల్ ఎజెంట్ల సమావేశానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో కోరుట్ల బూత్ లెవల్ ఎజెంట్ లు ఐదు బస్సులో తరలి వెళ్లారు. ఈ సందర్బంగా కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేముఖ్య అతిధిగా హాజర్ అయి పార్లమెంట్ ఎన్నికల కోసం బూత్ లెవల్ ఎజెంట్ లకి శిక్షణ ఏర్పాటు చేయనున్నారు అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యఅధిక సిట్లు గెలుచుకొని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నది అని అన్నారు. వీరితో పాటు కోరుట్ల నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,బూత్ కమిటీ మెంబర్లు హైదరాబాద్ కి తరలి వెళ్లారు.

## బూత్ కమిటీ కన్వీనర్ల శిక్షణ శిబిరంలో పాల్గొన్న జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ కన్వీనర్ల శిక్షణ శిబిరంలో కోరుట్ల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. గురువారం హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గంలోని 300 మంది కాంగ్రెస్ పార్టీ బూత్కమిటీ కన్వీనర్లు, బ్లాక్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కోరుట్ల విలేఖరితో టెలిఫోన్లో మాట్లాడుతూ రానున్న పార్లమెంటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు.తమందరం కూడా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే , సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ సంపూర్ణ విజయపథంలో దూసుకు పోయే విధంగా కృషి చేస్తామని అన్నారు.

## కోదండరామ్ కు ఎమ్మెల్సీ రావడం పట్ల హర్షం

**సూర్య, హుజురాబాద్**

గవర్నర్ కోటాలో ప్రొఫెసర్ కోదండరామ్ ను ఎమ్మెల్సీగా ప్రభుత్వం ఎంపిక చేయడం పట్ల టీజేఎస్ నాయకులు ముక్కెర రాజు, జేఏసీ నాయకులు ఆవునూరి సమ్మయ్య, భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకటరాజ%శీ%, శేఖర్ లు హర్షం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్ కు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, వీణవంక**



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి గురువారం వీణవంక మండలం నుండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వాహనంలో బయలుదేరారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసు కోవాలి

**సూర్య -కోరుట్ల**



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువతీ ,యువకుడు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవోలు రాజేశ్వర్, దూలం మధులు యువతకు పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా నుండి నంది చౌరస్తా వరకు యువతీ, యువ కులు, అధికారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు అనేది ఒక వజ్రాయుధం లాంటిదని ఆ ఓటును యువతి యువకులు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిషన్, ఎస్సై కిరణ్ కుమార్ తో పాటు అధికారులు, కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## టీఎస్ ఐపాస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

### - కలెక్టర్ అనురాగ్ జయంతి - అధికారులకు ఆదేశం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

టీఎస్ ఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన డీఐపీసీ, డీఎల్ సీ సమావేశము, సంబంధిత అధికారుల సమక్షంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించారు. ఆర్థిక సహాయం కింద ఎస్సీ లబ్ధిదారులు 34 మందికి రూ. 1,14, 69,206, ఎస్టీ లబ్ధిదారులు 18 మందికి 56,69,003, దివ్యాంగుడు ఒకరికి రూ.3,12,610, పావులా వడ్డీ కింద ఒకరికి రూ.15,327 మొత్తంగా 54 మంది లబ్ధిదారులకు గానూ రూ .కోటి 74 లక్షల 66వేల 146 ను సబ్సిడీ కింద ఆమోదించామని అధికారులు తెలిపారు. సమీక్ష లో జనరల్ మేనేజర్ డీఐసీ గణేష్ రాం తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక నిల్వలు స్వాధీనం

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కొండపాక గ్రామంలో పెట్రోలింగ్ చేస్తుండగా ఎర్ర సదయ్య ఇంటి ముందు, దేశాయిపల్లి గ్రామం నుండి మల్లారెడ్డిపల్లి గ్రామంనకు వెళుతుండగా మార్గ మధ్యలో మల్లారెడ్డిపల్లి గ్రామ పెద్దమ్మ గుడి దగ్గరలో దారికి ప్రక్కన ఖాళీ స్థలంలో 2 ఇసుక అక్రమ నిల్వలను ఎస్ఐ వంశీ కృష్ణ గుర్తించారు. అక్రమ నిల్వలు ఎవ్వరివి అని ఆరా తీయగా ఎలాంటి ఆధారాలు లభించనందున తహశీల్దార్ తిరుమల రావు కు సమాచారం అందించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మృతి చెందిన కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో ముద్దం రాజమ్మ, రొండ్ల సతీష్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి గురువారం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ చింతల శ్రీనివాస్ రెడ్డి, పత్తి కొండల్ రెడ్డి, మహేందర్, సబ్బని శ్రీనివాస్ లు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ మంత్రి ఈటల పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో రొండ్ల సతీష్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా గురువారం సతీష్ రెడ్డి చిత్రపటానికి మాజీ మంత్రి ఈటల రాజేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సంపత్ రావు, గౌతమ్ రెడ్డి, పెద్దిరెడ్డి, రఘు, వెంకట్ రెడ్డి, సమ్మిరెడ్డి, అఖిల్, కామిడీ వెంకట రెడ్డి, దాసరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య, హుజురాబాద్**



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికి గురువారం హుజురాబాద్ పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, ఆలేటి సుశీల, పుష్పలత, కిరణ్, సాహెబ్ బాషా, తౌసిఫ్, వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## సామాన్యుడికి ఓటు హక్కు వజ్రాయుధం

### - తహశీల్దార్ తిరుమల్ రావు

**సూర్య, వీణవంక**

సామాన్యుడికి ఓటు హక్కు వజ్రాయుధం అంటూ, ఓటు మనందరి హక్కు అని, 18 సంవత్సరాల పై బడిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు కలిగి ఉండాలని తహశీల్దార్ తిరుమల్ రావు పేర్కొన్నారు. గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే అధికారులు ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ కూడలి వద్ద చేరుకొని మానవహారంగా ఏర్పడి ఓటర్లచే ప్రతిజ్ఞ చేయించారు. వీణవంక గ్రామంలోని వృద్ధ ఓటర్లకు అధికారులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, బిఎల్వోలు, ఇతర శాఖల అధికారులు, కళాశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమస్యలపై కమిషనర్ కు వినతి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బస్టాండ్ లోని షాపింగ్ కాంప్లెక్స్ ల యజమానులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య సంఘం తరపున వినతిపత్రం అందజేసినట్లు షాపింగ్ కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తాటిపాముల రాము తెలిపారు. బస్టాండ్ కోసం దారిలో నిబంధనల విరుద్ధంగా ఒక డబ్బా ఏర్పాటు చేశారని, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద శుభ్రం చేసేవారు రావడం లేదని, వీటిని పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు.

# పట్టణ, గ్రామీణాభివృద్ధిలో అగ్రభాగాన నిలుస్తున్న కరీంగనర్ జిల్లా

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మౌళిక వసతుల కల్పనతో పట్టణ, గ్రామీణాభివృద్ధిలో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 32మంది కేంద్ర ప్రభుత్వ మిలటరి ఇంజనీరింగ్ సర్వీస్ శిక్షణ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారులు జనవరి 20 నుండి 25 వరకు కరీంనగర్ జిల్లా గ్రామ సందర్శనను ముగించుకొన్న సందర్భంగా



నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ జిల్లాలో శిక్షణ తీసుకోవడం ఎంతో ఉపయోగపడుతుందని, ఇక్కడ అనేక వనరులు ఉన్నాయని తెలిపారు. విద్యా, వైద్య, వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉంటు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాల కనుగునంగా అభివృద్ధి పనులను చేపడుతూ కరీంనగర్ జిల్లా అగ్రబాగాన నిలుస్తుందని తెలిపారు. ఆహారం, మంచినీరు, ప్రకృతివనాలు, వైకు%శీ%ఠదామాలు మొదలగు పనులతో అభివృద్ధిని సాధించిందని వివరించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన 32 శిక్షణా ర్థులు మాట్లాడుతూ, జిల్లాలోని నాగుల మల్యాల, రుక్మాపూర్, వెలిచాల, మదురాన గర్, అన్నారం గ్రామాల్లో పర్యటించడం జరిగిందని, గ్రామంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో మంచి మార్పులను తీసుకువచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జడ్పి సిఈఓ పవన్ కుమార్, ఆర్.టి.యం శ్రీనివాస్, 32మంది శిక్షణ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల లో మాథెమాటిక్స్ విభాగంలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న దండె శ్రీనివాస్ కి ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరా బాద్ పిహెచ్.డి పట్టాను ప్రధానం చేసిందని కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి తెలియజేశారు. "టైం సిరీస్ మోడల్స్ ఫర్ ఇండియన్ స్టాక్ ప్రైసెస్ ఆన్ బ్యాంకింగ్ డొమైన్" అనే అంశం పైన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ పట్టాను గైడ్ డాక్టర్ ఎం.రాఘవేందర్ శర్మ, ఓ.యు. ఆధ్వర్యంలో పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్ట్ లో వస్తున్న నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా విద్యార్థులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా మరిన్ని సరికొత్త పరిశోధనలు కూడా చేపట్టాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో విద్యార్థులకు విద్య బోధన చేస్తూ విద్యార్థుల ప్రతిభకు తోడ్పడాలని కోరారు. అధ్యాపకుడిగా 20 సంవత్సరముల విద్యాబోధన అనుభవం కలిగి ఉండి, డాక్టర్ పట్టాపొందిన దండె శ్రీనివాస్ అధ్యాపకుడిని హెచ్ , యస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ఏ. నాగరాజు, పాలనాధికారి పారువెల్ల రామారావు, చీఫ్ లైబ్రేరియన్ గొంటి రమేష్,ఇతర డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోదావరి నదిలో తేలిన రెండు మృతదేహాలు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణానికి సమీపంలోని గోదావరి నది బ్రిడ్జి వంతెన వద్ద రెండు మృతదేహాలను గురువారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి ప్రాంతానికి చెందిన కొయ్యడ రాకేష్ (33) అనే వ్యక్తి గత కొంతకాలంగా మానసిక అనారోగ్యంతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులను కొట్టిన కేసులో జైలుకు వెళ్లి రెండు నెలల క్రితం బయటకు వచ్చాడు. ఈనెల 19న ఇంటి నుండి బయటకు వెళ్లిన రాకేష్ గురువారం గోదావరి నదిలో శవమై కనిపించాడు. అదేవిధంగా బుధవారం గోదావరిఖని పట్టణానికి చెందిన అజీముద్దీన్ అనే వ్యక్తి గోదావరి నది వంతెన వద్ద తన మోటార్ సైకిల్, చెప్పులు విడిచి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అతని ఆచూకీ కోసం వెతికినప్పటికీ ఫలితం లేకపోవడంతో, గురువారం నది వంతెన సమీపంలోనే అజిముద్దిన్ మృతదేహం కనిపించింది. మృతునికి భార్య, ఆరు నెలల పాప ఉంది. ఈ రెండు మరణాలపై గోదావరిఖని టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హుజురాబాద్ లో టీజేఎస్ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ ఉద్యమ సారధి, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం కి గవర్నర్ కోటా లో ఎమ్మెల్సీ పదవికి ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో టీజేఎస్ నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, యువజన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి మోరే గణేష్, యువజన సమితి జిల్లా నాయకులు పల్లెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





## జనవరి 26న జరిగే ట్రాక్టర్స్ ర్యాలీని జయప్రదం చేయండి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎస్ కే యం పిలుపులో భాగంగా జనవరి 26న కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి కేదారి పిలుపునిచ్చారు. గురువారం రోజున ముకుంద లాల్ మిశ్రాభవన్లో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక , రైతు , ప్రజా వ్యతిరేక విధానాల వలన అవలంబిస్తున్న కార్పోరేటు మతోన్మాద విధానాల మూలంగా దేశంలోని కార్మిక వర్గం రైతాంగం పేద ప్రజలందరూ అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, బి కే ఎం యు జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయి కంటి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండేటి వాసుదేవ్, రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతో సమాజం బలోపేతమవుతుంది

**సూర్య - సుల్తానాబాద్**



ఓటుతో బలోపేతమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఇండియన్ పబ్లిక్ పాఠశాల డైరెక్టర్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో విద్యార్థులకు ఓటర్ల అవగాహన సదస్సు,నమూనా పోలింగ్ నిర్వహించి తద్వారా ఓటింగ్,ఎన్నికల విధానం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, గెలుపొందిన విద్యార్థులకు పత్రాలు అందజేయడంపై అవగాహన కల్పించారు. ఓటు హక్కు విద్యార్థినీ,విద్యార్థులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు ఎంతో శక్తివంతమైందని ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధం లాంటిదని, ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కోసం ఈ మాక్ పోలింగ్ నిర్వహించడం జరిగిందని, నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొ న్నారు.

## పిల్లలలో రక్తహీనత గుర్తించడానికై రక్త పరీక్షలు

**సూర్య, వీణవంక**



పిల్లలలో ఉన్న రక్తహీనతను గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే బాల, బాలికలకు రక్త పరీక్షలు నిర్వహి స్తున్నారు. దానిలో భాగంగా జమ్మికుంట టీం - ఏ డాక్టర్ శ్రీనిత, వైద్యాధి , కారి స్వర్ణ లత ఏఎన్ఎం కేజీబీవీ వీణవంకలో రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు రక్తహీనత రాకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. రక్తహీనతను గుర్తించిన పిల్లలకు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఎలిగేటి లావణ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్గం గ్రామపంచాయితికి నిధులు మంజూరు చేయండి

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ లేఖ..**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి రూ.50 లక్షలు నిధులు మంజూరు చేయాలని కోరుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గురువారం లేఖ రాశారు. అంతర్గాం గ్రామపంచాయితీ భవనం శిథిలావస్థకు చేరిందని, గ్రామ పంచాయితీ భవనం వినియోగానికి అనువుగా లేకోవడం తో నూతన భవన నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఏర్పడిందని తెలిపారు. నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం చేపట్టేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల నుండి ప్రత్యేకంగా రు.50 లక్షలు మంజూరు చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి ని కలిసిన డీఎస్సీ

**- 98 క్వాలిఫైడ్ టీచర్లు**

**సూర్య, హుజురాబాద్**



దశాబ్దాల నుండి పరిష్కారం కాని తమ సమస్యను పరిష్కరించాలంటూ కోరుతూ గురువారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను హైదరాబాద్ లోని ఆయన నివాసంలో డీఎస్సీ - 98 క్వాలిఫైడ్ టీచర్లు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 1998 నుండి తమ సమస్య అపరిష్కృతంగా ఉందని, గత ప్రభుత్వం సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1998 - క్వాలిఫైడ్ టీచర్లకు అక్కడి ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందని, మన రాష్ట్రంలో కూడా ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. 1998 - డీఎస్సీ క్వాలిఫైడ్ టీచర్ల సమస్య తనకు తెలుసని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని భట్టి విక్రమార్క వారికి హామీ ఇచ్చారని తెలిపారు.

## జీవో నెంబర్55 ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**సూర్య - సుల్తానాబాద్**



ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55 ను వెంటనే వెనక్కి తీసుకోవాలనీ ఎబివిపి విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఏబీవీపీ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రవీణ్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములు లను హైకోర్టుకు కేటాయించవద్దనీ నిరసన తెలిపిన రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ పైన పోలీసులు క్రూరంగా ప్రవర్తించి జుట్టు పట్టుకోని బైక్ పైన లాగుతూ వెళ్లడం దుర్మార్గపు చర్య అని, భాధులైన కానిస్టేబుల్స్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని తుంగలో తొక్కి వ్యవసాయ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించిన నిర్ణయం వెనక్కి తీసుకోవాలనీ, లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడుతాని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల నాగచంద్ర, సుల్తానాబాద్ నగర కార్యదర్శి అమరగొని శ్రీనివాస్, నాయకులు వినయ్, అఖిల్, సాయి కిరణ్, నిశాంత్ పాల్గొన్నారు.

## ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు

**- తహసీల్దార్ విజయ్ ప్రకాష్ రావు**

**సూర్య కోనరావుపేట**

ఓటర్ల చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఓటు ఉన్న ప్రతి పౌరుడు ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు పేర్కొన్నారు. గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది తో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... 2011 నుంచి ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ప్రజల్లో ఓటు హక్కు పై చైతన్యం తెచ్చేందుకే వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికలలో ఓటు వేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు ఆవశ్యకతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ లు రజనీ,రాజశేఖర్,సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య మంథని**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథని లో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యూ ఏసీ, జాతీయ సేవా పథకం, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. తాహెర్ హుస్సేన్ గారు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అర్హులైన వారందరూ తమ ఓటు హక్కును విధిగా వినియో గించుకొని మంచి పాలకులను ఎన్ను కోవాలని తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కోఆర్డినేటర్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బెజ్జంకి అమర్నాథ్ మాట్లా



డుతూ ఎన్నికల సంఘం ఆవిర్భావం సందర్భంగా జనవరి 25వ తేదీని మన దేశంలో జాతీయ ఓటరు దినోత్సవం గా జరుపుకుంటున్నామని , ప్రజాస్వామ్యానికి వెన్నెముక ఎన్నికలు కాబట్టి ఈ ఎన్నికలు ఓటుతో ముడిపడి ఉంటాయి కావున మంచి పాలకులను ఎన్నుకోవాలంటే 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయుడు విధిగా ఓటరుగా నమోదు చేసుకొని ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయాలని విద్యార్థులకు సూచిస్తూ, విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారా యణ, అకడమిక్ కోఆర్డినేటర్ పరిషయ్య, గ్రంధ పాలకులు డాక్టర్. భరత్, అధ్యాపకులు సతీష్ అమర్నాథ్, ముకుందము, మానస, బోధనేతర సిబ్బంది అశోక్, శ్రీనివాస్, సుధాకర్ , రాజు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**సూర్య, ఇల్లందకుంట**



జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురు వారం ఇల్లందకుంట మండలం లో తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రకటించి, కుల మత ప్రాంత జాతి భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికీ భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పించిందని, మన ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ద్వారా మనమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చని , కావున ఓటు ఒక వజ్రాయుధమని ఓటు వేయడం అందరి బాధ్యత అని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. అంతేకాకుండా "ఐ ఓట్ ఫర్ సూర్ " అనే నినాదంతో మండలంలో భారీ ర్యాలీని తీశారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బి. వరలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్, గిరిధవ రవి, జూనియర్ అసిస్టెన్స్ విక్రమ్ రెడ్డి, శ్రీనివాస్, కవిత, అనూష, ధరణి ఆపరేటర్ దేవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకా కళ్యానార్థం మహాయాగం నిర్వహణా

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఎస్.ఆర్.ఎస్.పి గార్డెన్ లో గురువారం లోక కళ్యాణార్థము ఉచితంగా విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ మూల మంత్ర హవనం 27 కుండములచే 108 దంపతులచే మహా యాగ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా ముల్కల గ్రామ గురు స్వామిలు శ్రీశ్రీశ్రీ చంద్రమౌళి ఈశ్వర స్వాముల మరియు బ్రహ్మ శ్రీ శ్రీపాద లక్ష్మీ నరసింహ శాస్త్రి జగిత్యాల వారి వేద మంత్రాలచే ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళిశ్వర స్వామి మాట్లాడుతూ లోక కళ్యాణార్థము పట్టణానికి చెందిన స్వర్ణకార సంఘం, మనుమయ సంగం, పద్మశాలి, వైశ్య, పలు వ్యాపార సంఘాల సహకారం చే ఉచితంగా నిర్వహణ జరిగిందని తెలిపారు. ఇది ఎంతో మంచి కార్యక్రమం అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి సేవ మార్గాలు అందజేసిన వారికి అన్ని విధాల సుఖ,సంతోషాలతో చేకూరుతాయని,ఆ భగవంతుని ఆశీస్సులు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘ అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పులిమామిడి చంద్రయ్య, స్వర్ణకార రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి, జోగా జగదీశ్వర్, సంబోధి శ్రీధర్ చారి, భీమనాతి సత్యనారాయణ,108 జంటలు భక్తులు పాల్గొన్నారు .

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు

**సూర్య సైదాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**



చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ భర్త గాలన్న ఇటీవల మరణించగా వారి స్వగ్రామం సైదాపూర్ మండల్ వేంకటేశ్వరునిపల్లి గ్రామంలో తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కటారి రేవతి రావు వారికి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించినారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ ఫుడ్ కమిషన్ సభ్యురాలు మునుకుంట్ల భారతి, టీఆర్ఎస్ నాయకురాలు ప్రభావతి పాల్గొన్నారు.

## మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి

**సూర్య గొల్లపల్లి**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి చెందిన భారతదేశంగా మారడం ఇంకెంతో దూరంలో లేదని గొల్లపల్లి మండల వికసిత భారత్ అంబాసిడర్ బిజెపి జిల్లా నాయకులు ఈర్తి మధుకర్ యాదవ్ అన్నారు. మండలంలోని భీంరాజ్ పల్లి గ్రామంలో గురువారం జరిగిన వికసిత భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుమారు 320 పథకాలను గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు తెలియజేయడం కోసం కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పేదలకు అందేలా చేయడం కోసం వికసిత భారత సంకల్ప యాత్ర గత అంబర్ 15వ తేదీన శ్రీమాన్ నరేంద్ర మోడీ గారు ప్రారంభించారని దేశం లోని ప్రతిగ్రామం లో ఈ యాత్రఈ నెల 26వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలోని అంతర్గత భద్రతతో పాటు సరిహద్దు పద్ధతిగణనీయంగా మెరుగుపడిందని కరోనా సమయంలో టీకాలతో పాటు దేశవ్యాప్తంగా పేదలకు ఉచిత ఆహార పదార్థాలు అందజేశారని తెలియజేశారు అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రధానమంత్రి ఉజ్వల యోజన ప్రధానమంత్రి ముద్ర యోజన ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి యోజన లాంటి పథకాలను వినియోగించుకోవాలని కోరారు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి , బీజేపీ నాయకులు సిలివెరీ సత్యం, శ్రవణ్ , పలు శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## హరి అశోక్ కుమార్ కు కలెక్టర్ చే విశిష్ట సేవల పురస్కారం.

**సూర్య జగిత్యాల**



14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా చేతుల మీదుగా సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ విశిష్ట సేవల పురస్కారం అందుకున్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం సమావేశ మందిరంలో 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో కలెక్టర్ సూచనల మేరకు 80 ఏళ్ల సీనియర్ సిటీజేన్స్ ఇంటి నుంచే ఓటు వేయడానికి ఇంటింటా అవగాహన కల్పించడం,వారి నుంచి ఓటు వేసేందుకు దరఖాస్తులు తహశీల్దార్ కార్యాలయాల్లో సమర్పించడం వంటి ఓటర్ల అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా తానూ, తమ కమిటీ ప్రతినిధులతో చేయించడం తో హరి ఆశోక్ కుమార్ ను విశిష్ట సేవల పురస్కారం కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు బి.ఎస లత,(రెవెన్యూ ), టి.ఎస్.దివాకర్,(స్థానిక సంస్థలు ) జగిత్యాల ఆర్డీవో నర్సింహా మూర్తి,స్వీప్ ఎన్నికల అధికారి లక్ష్మీ నారాయణ ,జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్,డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ రావు, పాల్గొన్నారు.

## ఘనంగా సాంస్కృతిక నృత్యాలు

**సూర్య, మెట్ పల్లి టౌన్**



పట్టణంలోని సూర్యోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో గురువారం సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థనీ, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ దోంతుల రాజకుమార్, డైరెక్టర్ చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్,ప్రిన్సిపల్ విజయ కుమారి,ఉపాధ్యాయ, ఉపాధ్యాయని బృందం పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందనున్న సేఫ్టీ జీ.ఎం కు ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఎపిఎ డివిజన్ అడ్రియాల గని ఆవరణ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సేఫ్టీ జీ.ఎం రామగుండం రీజియన్ గా విధులు నిర్వహిస్తు, ఈ నెల 31 న ఉద్యోగ విరమణ పొందనున్న ఎస్. సాంబయ్య ని ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ అధికారి కొలిపాక నాగేశ్వర రావు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ ఎస్.సాంబయ్య సింగరేణి సంస్థలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ సీతా రామం, ఏరియా సేఫ్టీ అధికారి సి.హెచ్. వెంకట రమణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ టీ. రఘురాం, ఎస్.వో.ఎం లు కే.జనార్ధన్, ఎం.తిరుపతి లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పీర్ పహాడీ బాబా దర్గా ఉరుసు ఉత్సవాలు

**-ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు.**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని బేగంపేట గుట్టపై గల సయ్యు దిన బీర్ పహాని బాబా ఉర్సు ఉత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయి. గురువారం సాయంత్రం ఫాతిహా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. శుక్రవారం రోజున సందన్, శనివారం రోజున ఉరుసు ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు దర్గాను పూర్తిగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. కింది నుండి గుట్ట పై వరకు భక్తుల సౌకర్యార్థం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. త్రాగునీటి సౌకర్యం కల్పించారు. అలాగే శుక్రవారం రోజున సందల్(గంధం) బేగంపేట కాజీపేట వరంగల్ కాగజ్ నగర్ మంథని తధాల ప్రాంతాల నుండి తీసుకువచ్చి పీర్ పాడి బాబా వారికి సమర్పిస్తారు. కాగా ఈ ఉర్సు ఉత్సవాలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మహారాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్ నుండి భక్తులు హాజరవుతారు. శనివారంతో ఉరుసు ఉత్సవాలు ముగుస్తాయి.



## మిర్చి పంటపై అవగాహన సదస్సు

**సూర్య ముత్తారం**

నాబార్డ్ సహకారంతో వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ నిర్వహణలో నడుపబడుతున్న ముత్తారం ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో గురువారం నాడు ముత్తారం రైతు వేదికలో మిర్చి పంట ప్రాసెసింగ్ పై రైతులకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ ప్రతినిధులు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సులో రైతులకు వ్యవసాయ అధికారులు మిర్చి పంటలో మేలైన రకాలను ఎంచుకొని ప్రాసెసింగ్ చేసి చేస్తే రైతుకు ఆదాయం ఎక్కువ వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్చి ప్రాసెసింగ్ చేయుటకు మహిళలతో ప్రత్యేకంగా ఎఫ్.పి.ఓ ఏర్పాటు చేసేందుకు ఎస్ హెచ్ జి మహిళలతో చర్చించారు. అదేవిధంగా వ్యవసాయ పంట క్షేత్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ ప్రతినిధి జీవదొరై స్వామి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సెరికల్చర్ ఆర్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఏవో శ్రీకాంత్, హెచ్ ఓ శ్రీకాంత్, ఏఈవోలు, డిపిఎం, ఏపీఎం, వెలుగు రేఖ గ్రామీణ అభివృద్ధి సంస్థ సీఈవో రజిత, ముత్తారం ఎఫ్.పి.ఓ సీఈఓ శ్రీనివాస్, ఎస్ హెచ్ జి మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకునికి దక్కిన గౌరవం.

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో టీ జె ఎస్ అధినేత ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కోదండరాంను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించడం పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేస్తూ, ఉద్యమకారుల తో కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కోదండరాం సార్ ఎన్నో ఉద్యమాలు చేశారని వారి పిలుపుతో ఎంతోమంది రాష్ట్ర ఏర్పాటులో పాల్గొన్నారని ఆయన అన్నారు. ఉద్యమ నాయకునికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సర్వర్ మాజీ కో ఆప్షన్ నెంబర్, కర్ర లక్ష్మారెడ్డి, పరకాల కర్ణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, ఆకు నూరు పురుషోత్తం రెడ్డి, మిట్టపల్లి రామస్వామి, ఆ రెల్లి కుమార్, నూనె కుమారస్వామి, కొత్త రెడ్డి రంజిత్ రెడ్డి, పోలోజు రామ్మూర్తి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

సూర్య పెద్దపల్లి



గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించామని జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సందర్శించి పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. మందులు, ఆహారం సరఫరాపై ఆరా తీశారు. నూతన ప్రభుత్వం ఏర్పడినందున ప్రభుత్వ ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకోవడానికి తాము సందర్శించినట్లు పుట్ట మధూకర్ తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో మాతా శిశు ఆసుపత్రులను గొప్పగా తీర్చిదిద్దామని, వాటి వలన పేద ప్రజలకు వైద్యం అంది ఎంతో లబ్ధి చేకూరిందని అన్నారు. ఆసుపత్రిలో వైద్యులు సరిపడే సంఖ్యలో ఉన్నా సిబ్బంది కొరత ఉందని, కొంతమేర మందుల కొరత ఉందని తమ దృష్టికి వచ్చిందన్నారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం దృష్టికి పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను తీసుకెళ్తామని వైద్యులతో జడ్పీ చైర్మన్ అన్నారు. రోగులను ఆసుపత్రి వైద్య సిబ్బంది తమ కుటుంబ సభ్యులవలె చూస్తున్నారని కితాబు ఇచ్చారు. అన్నీ సక్రమంగా అందుతున్నాయని రోగులు తమతోనే చెప్పినట్లు పుట్ట మధూకర్ తెలిపారు. ఎలాంటి అంతరాయాలు లేకుండా పేద ప్రజలకు వైద్యం అందాలని, జిల్లా ఆసుపత్రి వైద్యులు పేద ప్రజలకు సేవలు అందించాలని జడ్పీ చైర్మన్ మధూకర్ వైద్యులను కోరారు. చైర్మన్ వెంట ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాకాంత్, వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి పేరిట అక్రమ వసూళ్ళు.

**- వ్యక్తి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు**

సూర్య కోనరావుపేట

గ్రామాభివృద్ధి పేరిట ఇసుక ట్రాక్టర్ల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడ్డ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామ శివారులోని మూలవాగు నుండి అధికారుల అనుమతులతో ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ యజమానుల వద్ద వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తాడు మల్లేశం అనే వ్యక్తి గ్రామాభివృద్ధి పేరుతో ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.150 అదనంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు రాగా విచారణ చేసి అక్రమంగా వసూలు చేస్తున్న మల్లేశం పై కేసు నమోదు చేసి రిమాండ్ తరిలించామన్నారు. మండలంలో ఎవరైనా గ్రామాభివృద్ధి పేరుతో గ్రామాల్లో బలవంతపు అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు.

## జిల్లాలోని చిట్ఫండ్ నిర్వాహకులపై పీడియాక్ట్ నమోదు చేయాలి.

**- ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



జిల్లాలోని చిట్ఫండ్ నిర్వాహకులు చిట్ గడువు ముగిసిన చిట్ వేసిన వారి డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ చిట్ నిర్వాహకులు,మేనేజర్లు ఒకరిమీద ఒకరంటూ దాటవేత సమాధానాలు చెప్పుతూ బాధితులను తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారని ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చిట్ అక్షర,భవిత,నిర్వాహకులు బ్రాంచీలు ఏర్పాటు చేసి చిట్ వేసిన వారి డబ్బులతో రంగా రెడ్డి, శామీర్ పేట్ నల్గొండ హైదరాబాద్ ఇంకా అనేక రాష్ట్రాల్లోని నలుమూలల్లో వెంచర్స్ ఏర్పాటు చేసి దందాలు చేస్తూన్నారన్నారు.ఒక వేళ చిట్ వేసిన వారు ఆర్థిక పరిస్థితులు బాగోలేక చిట్ ఆపేస్తే జీఎస్టీ పేర కట్టిన డబ్బుల మీద 18పర్సేంటెజ్, ఆయాకంపెనీల కమీషన్ 5పర్సంటేజ్ కంపెనీ అభీష్టం మేరకు కట్ చేసుకొని ఇస్తున్నారని ఇదేంటాని ప్రశ్నిస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకొండంటు పైగ బాధితులను బెదిరిస్తున్నారన్నారని చిట్ లను ఎగ్గోట్టి బాధితులను ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్వాహకుల ఆస్తులపై సిబిసిఐడి విచారణ జరిపి పీడియాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## కన్నుల పండుగగా సాయిబాబా మహా కుంభాభిషేకం

**హాజరైన ఎమ్మెల్సీ కవిత,ఎమ్మెల్యేలు,జడ్పీ చైర్పర్సన్.**

సూర్య, రాయికల్



రాయికల్ మండల ఇటిక్యాల గ్రామం లో సాయి బాబా ఆలయం లో మహా కుంభాభిషేకం కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా జరిగింది. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం లో వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,మాజీ ఎంపీ కవిత,జిల్లా.బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు,స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు,కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్,జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు,సాయప్ప ట్రస్ట్ చైర్మన్ చెన్నమనేని నివేదిత కృష్ణారావు హిమవంతరావు లు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు సాయప్ప ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంధ్యారాణి,జెడ్పిటిసి అశ్విని జాదవ్,రాయికల్ మండల,గ్రామాల నాయకులు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## టి ఎస్ టి యు కేలండర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి

సూర్య - కథలాపూర్

జిల్లా కేంద్రంలో విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి టి ఎస్ టి యు క్యాలెండర్ ను గురు వారం ఆవిష్కరించారు.ఈ సందర్బంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లే పరమేశ్వర్, జిల్లా అధ్యక్షుడు మామిడిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి పోచంపల్లి కొమురయ్య, ఆర్థిక కార్యదర్శి లచ్చయ్య, రాష్ట్ర బాధ్యులు సంక చంద్ర శేఖర్, కటుకం సురేందర్, బోగ శ్రీధర్, చౌదారపు విష్ణు, రవి కుమార్, వాసుదేవ్, మహేందర్, దుర్గ ప్రసాద్, పరాందాం, మహేందర్ రావు, రాజేశం, సాయి రెడ్డి, విజయ్, కృష్ణ తదితరులు ఉన్నారు.

## నగరంలోని అక్రమ కట్టడాలు పట్టించుకోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు

**- సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ నగరంలో ఇష్ట రాజ్యాంగ ప్రధాన మార్కెట్ ప్రాంతంలో మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి ప్రాంతాలలో ఇష్టారాజ్యంగా అక్రమ కట్టడాలు రోడ్డుపైకి, డ్రైనేజి ల పైకి వచ్చి నిర్మిస్తున్నారని కనీసం వారిపై చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు జంకుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పట్టించుకోకుండా రోడ్డుపైనే సెట్ బ్యాక్ లేకుండా డ్రైనేజీలపై నిర్మాణాలు చేస్తూ రోడ్డు స్థలాన్ని కూడా ఆక్రమించి నిర్మాణం చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మందలించకపోవడం అక్రమ కట్టడాలను తొలగించకపోవడం చూస్తుంటే వారిపై పలు అనుమానాలు వస్తున్నాయన్నారు.సామాన్యులు చిన్న ఇల్లు నిర్మించుకుంటే ఫీట్ ముందుకు జరిగిన తొలగించే అధికారులకు మార్కెట్ ప్రాంతంలో అక్రమ కట్టడాలు కనిపించకపోవడం సిగ్గుచేటు అన్నారు.అసలే మార్కెట్ కి వెళ్లాలంటే ఇరుకు దారులు ఉన్నాయని ఇంకా వాటిని కూడా కబ్జా చేస్తున్నారని వీరి పై చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నట్లు అని ఆయన ప్రశ్నించారు.నిబంధనలు పూర్తిగా తుంగలో తొక్కి నిర్మాణాలు చేసి లక్షల రూపాయలు అర్జించాలని చూస్తున్నరని ఇది దారుణమైన చర్యఅని వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులువెంటనే అక్రమ కట్టడాలు తొలగించాలని లేనిపక్షంలో టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వం అవినీతి పై ఉద్యమిస్తామని పైడిపల్లి రాజు హెచ్చరించారు.

## మల్యాల సిఐ దామోదర్ రెడ్డి కు సన్మానం

సూర్య మల్యాల



ఇటీవల మల్యాల సర్కిల్ పోలీస్ స్టేషన్ లో బాధ్యతలను చేపట్టిన మల్యాల సిఐ దామోదర్ రెడ్డిని గురువారం మల్యాల సింగల్ విండో చైర్మన్ ముత్యాల రామ్ లింగారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, తాటిపాముల జగదీష్, సర్వపూర్ మాజీ సర్పంచ్ హనుమంతు, మల్యాల గణేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సన్మానించారు.

## సభ్యసమాజం అసహ్యించుకునేలా పోలీసులు వ్యవహరించారు

**- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



ఏబీవీపీ మహిళా నాయకురాలిపై పోలీసులు వ్యవహరించిన తీరును సభ్యసమాజం అసహ్యించు కుంటోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. "ఝాన్సీ ప్రజల కోసం నిజాయితీగా, శాంతియుతంగా పోరాడుతున్న నాయకురాలు. ఆమెను జుట్టుపట్టకుని స్కూటర్ పై బరబరా ఈడ్చుకుంటూ లాక్కుపోతారా? ఇంతకంటే హేయమైన చర్య ఉంటుందా? సభ్య సమాజం అసహ్యించుకుంటోంది"అని మండి పడ్డారు. తక్షణమే సమగ్రమైన న్యాయ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## జీఓ 55ను వెనక్కి తీసుకోవాలి..

సూర్య పెద్దపల్లి



ప్రభుత్వం జీఓ నం. 55ను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఏబీవీపీ నగర శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ ఉద్యాన వర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించవద్దని జీఓ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని నిరసన తెలుపుతున్న విద్యార్థులపై, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీపై పోలీసులు జుట్టు పట్టుకొని బైక్పై లాగుతూ తీసుకెళ్లడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మ దహనం చేశారు. బాధ్యులైన కానిస్టేబుల్స్పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి వర్సిటీ- భూములను హైకోర్టుకు కేటాయించే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి లేని పక్షంలో ఏబీవీపీ రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని కార్యచరణ రూపొందించి యూనివర్సిటీ-లో గుంట భూమి కూడా వదలమని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి అజయ్, జోనల్ ఇన్చార్జులు, అరవింద్, రాకేష్, నాయకులు వంశీ, సాయి తేజ, శ్రీదత్త, ఆదిత్య, శివ, సూర్య, మారుతి, అభిషేక్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నరు . గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను సందర్శించి గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఘనంగా వేడుకలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,డీసీపీ రాజు, ఆర్డీవో మహేశ్వర్, ఏసిపిలు ప్రతాప్, నరేందర్,ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి,డి ఈ ఓ జనార్దన్ రావు, డి డబ్ల్యు ఓ సరస్వతి, తాహసిల్దార్లు రాజేష్, నవీన్ కుమార్, సురేష్, ఆర్ఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జైలు శిక్ష పడి తప్పించుకొని తిరుగుతున్న నేరస్తుడి అరెస్ట్

సూర్య వీణవంక



క్రైమ్ నెంబర్ 41/2007 రేప్ కేసులో 10 సం. రాలు జైలు శిక్ష పడిన తర్వాత పోలీసులు, చట్టం నుండి తప్పించుకొని, పోలీసులకు దొరకకుండా తిరుగుతున్న వల్బపూర్ గ్రామానికి చెందిన తాటికంటి సంపత్ ను హెడ్ కానిస్టేబుల్ నేర్పటి సారయ్య పట్టుకొని రాగా, జ్యూడిషయల్ రిమాండ్ గురించి హుజురాబాద్ కోర్ట్ కు పంపనైనదని వీణవంక ఎస్ఐ బి.వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**- వాహనదారుల ప్రాణాలు కాపాడడమే ప్రధానం - డీఆర్ఎస్ సీ సమావేశంలో చైర్మన్**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి - ఐడీఓసీలో సమీక్ష**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని డీఆర్ఎస్ సీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ అఖిల్ మహాజన్, వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. అనంతరం అన ురాగ్ జయంతి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నుంచి వాహనదారులను కాపాడడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా జిల్లాలోని ప్రధాన మార్గాల్లో వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్స్, స్ట్రిప్స్, ఎంత వేగంతో వెళ్ళాలో సూచించే బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. వీటిపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. సైన్ బోర్డ్స్, వేగాన్ని సూచించే బోర్డు లు ఏర్పాటు చేసేందుకు ఎవరైనా దాతలు ఉంటే సంప్రదించాలని ఆర్ అండ్ బీ అధికారులు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లకు సూచించారు. ప్రస్తుత జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా 'సీపీఆర్' పై జిల్లాలోని గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, టీచర్స్, పంచాయతీ కార్యదర్శి, రోడ్డు భద్రతా క్లబ్ సభ్యులతో కలిసి అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సదస్సుల నిర్వహణ కు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రోడ్డు భద్రత చర్యల పర్యవేక్షణకు జిల్లా రవాణా అధికారి కొండల్ రావు ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు. నిత్యం సంభవించే మరణాల్లో ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లో చనిపోయే వారు ఉంటున్నారని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగిన స్థలానికి ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, రవాణా, పోలీస్ శాఖ అధికారులు కలిసి వెళ్లాలని, అక్కడ ప్రమాదం ఎందుకు జరిగిందో విశ్లేషించాలి లని ఎస్పీ పేర్కొన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో రోడ్డు ప్రమాదాలు పొంచి ఉండే స్థలాల్లో రోడ్డు స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని ఆయా మున్సిపల్ కమిషనర్ లకు సూచించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరిగే



13 'బ్లాక్ స్పాట్' లను వివిధ శాఖల అధికారులతో కలిసి మరోసారి పరిశీలిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు లైసెన్స్ లు ఇప్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతీ వాహనదారుడు తప్పకుండా లైసెన్స్, వాహనానికి బీమా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డీపీఓ రవీందర్, ఆర్ అండ్ బీ ఈఈ శ్యాంసుందర్, పంచాయతీ రాజ్ ఈఈ సూర్య ప్రకాశ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, డిస్ట్రిక్ట్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ అన్సారీ, సెస్ ఎండీ సూర్యచంద్ర రావు,సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లు అయాజ్, అన్వేష్, వేములవాడ రాజన్న ఆలయ ఈఓ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదుకు తరలిన బూత్ సాయి ఏజెంట్లు

**సూర్య చిగురు మామిడి**



బూతు లెవల్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశానికి మండలానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు గురువారం భారీగా తరలి వెళ్లారు. మండలం లోని పలు గ్రామాల నుండి గత అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ తరఫున బూత్ స్థాయి ఏజెంట్లుగా పనిచేసిన వారికి ఆహ్వానము అందగా బయలుదేరి వెళ్లారు. హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే హాజరు కానున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమొల రవీందర్ జెండా ఊపి బస్సును ప్రారంభించారు.

## వాసవి విద్యా కమిటీ అధ్యక్షులుగా పడిగెల శ్రీనివాస్

**సూర్యమెట్ పల్లి టౌన్**



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘ అనుబంధమైన వాసవి విద్యా కమిటీ అధ్యక్షునిగా పడిగెల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బండారి సదాశివ కుమార్, కోశాధికారిగా చీలమంతుల శివకుమార్, సంయుక్త కార్యదర్శిగా పాంపటి అరుణ్ లను గురువారం ఎన్నుకున్నారు. అనంతరం వారికి ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలరపు లింబాద్రి మరియు ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు మైలరపు రాము లు నియామక పాత్రలను అందజేశారు. వారి నియమాపం పట్ల పలువురు ఆర్యవైశ్య నాయకులు న్యాయవాదులు, జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**సూర్య రుద్రంగి**



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో అధికారులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తహసిల్దార్ శ్రీలత, అధికారులు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో విద్యార్థులు నమూన ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలుస్తుందని, భవిష్యత్తులో విద్యార్థులకు ఓటు హక్కు వచ్చిన తరువాత ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటు హక్కును సద్వినియోగపరుచుకొని మంచి నాయకుల్ని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు, బూత్ లెవల్ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

**సూర్య చిగురు మామిడి....**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ మాజీ సర్పంచ్ చెప్యాల నారాయణ రెడ్డి గారి తండ్రి చెప్యాల రాంరెడ్డి ఇటీవల అనారోగ్యం కారణంతో మృతి చెందిన విషయం తెలుసుకుని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు మామిడి అంజయ్య మృతుని కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఓగులాపూర్ గ్రామంలో తాటిపెల్లి లక్ష్మణ్ తల్లి తాటిపెల్లి దుర్గవ్వ మరణ వార్త ను తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ముదిమాణిక్యం సర్పంచ్ జక్కుల రవీందర్, ఓగులాపూర్ సర్పంచ్ బోయిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బద్దం సంతోష్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు నారాయణ, ఎస్ కే సిరాజ్ నాయకులు కలువల రాజేశ్వర్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్

**సూర్య మల్యాల**



మాల్యల మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగా మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకే రవిశంకర్ వారికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడసానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ కోరండ్ల నరేందర్ రెడ్డి మాల్యాల్ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్ సింగిల్ విండో చైర్మన్ లు సాగర్ రావు రామలింగారెడ్డి మండల కో అప్షన్ అజారుద్దీన్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ అసం శివ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, జగదీశ్వర్ కటిపెల్లి శ్రీనివాస్ మాల్యల గణేష్ సల్మాన్ మల్లేశం సంగా సతన్న సర్వపూర్ మాజీ సర్పంచ్ హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ నుండి నాంపల్లి వెళ్లే రహదారి సూరజ్ టైలర్ ముందు ఒక కారు అదుపుతప్పి డివైడర్ను ఢీకొని పల్టీ కొట్టింది. ప్రమాద సమయంలో కారులో డ్రైవర్ మాత్రమే ఉండడంతో ప్రాణాపాయం తప్పింది. స్థానికుల సహాయంతో స్వల్పగా గాయపడ్డ డ్రైవర్ ను ఆసుపత్రికి తరలించారు.

## మంత్రి సీతక్క కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)కు స్థానిక జిల్లా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహజన్ పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారి వెంట స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, స్థానిక పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మంత్రి సీతక్కతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు

## దత్తత చట్టభద్ధంగా తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



దత్తత చట్టభద్దంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి తెలిపారు.కలెక్టర్ ఛాంబర్ లో శిశు గృహలో ఉన్న నాలుగు నెలల బాలికను మహిళా శిశు సంక్షేమ ద్వారా దత్తత పొందిన చెన్నై చెందిన తల్లీ తండ్రులకు బాలికకు సంబందించిన పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా దత్తత చట్ట ప్రకారం తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీసీపీఓ శాంత, శిశు గృహ మేనేజర్ తేజస్వీ, రాజ్ కుమార్ తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సాహితీ సేనాధిపతి దాస్యంకు అభినందనలు తెలిపిన రచయితలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ సాహిత్య పరిషత్ వారి ధర్మనిధి సాహిత్య పురస్కారాన్ని అందుకుంటున్న సాహితీ సేనాధిపతి దాస్యం సేనాధిపతికి సాహితీ గౌతమి అధ్యక్ష కార్యదర్శులు నంది శ్రీనివాస్,కొత్త అనిల్ కుమార్,గంద్ర లక్ష్మణ రావు, నలిమెల భాస్కర్,కల్వకుంట రామకృష్ణ, స్తంభంకాడి గంగాధర్, కె ఎస్ అనంతాచార్య,, మాడిషెట్టి గోపాల్, అన్నవరం దేవేందర్, గాజుల రవీందర్, అన్నాడి గజెందర్ రెడ్డి,వైరాగ్యం ప్రభాకర్, సంకేపల్లి నాగేంద్ర శర్మ, దొమ్మటి శంకర్, గంగుల శ్రీకర్,నటులు అర్ ఎస్ నంద, కొత్తకొండ సత్యనారాయణలు, కరీంనగర్ జిల్లా కవులు రచయితలు అభినందనలు తెలియజేశారు.

## రైతుల విజ్ఞాన యాత్ర

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలంలోని రైతులను జిల్లా ఉద్యాన శాఖ పట్టుపరిశ్రమ – లోహియా ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ఆధ్వర్యం లో రైతులకు సాగు పద్ధతులు,అంతరపంటల యాజమాన్యం, దిగుబడ ి,మార్కెటింగ్, ఫ్యాక్టరీ పై అవగాహన కల్పించేందుకు అశ్వారావుపేటలోనీ ఫ్యాక్టరీ యజమాన్యంతో రైతుల యొక్క సందేహాలు, ముఖాముఖి చర్చించి ఫ్యాక్టరీ లో నూనె తీసేవిధనం,విలువ ఆధారిత వస్తువుల గురించి వివరిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారి రాహుల్ మాట్లాడుతూ,జిల్లాలో అధిక దిగుబడి,తక్కువ ఎత్తు గల మొక్కలతో రైతులకు అందిస్తూ ఫ్యాక్టరీ పనులు కూడా వేగంగా పూర్తుతుందని రైతులకు వారి ఇతర పంటలతో పోల్చినపుడు ఆయిల్ పామ్ లో నికర ఆదాయం వస్తుదని తెలిపారు ఈ కార్యక్రమం లో రైతులు గూడ ఎలిసే రాజు,తీగల అశోక్ ,విక్రమ్,స్వామి రెడ్డి,జెంగిలి నర్సయ్య,మేర గంగదేర్,ఆవుల గంగు ,పతిరెడ్డి రాజు ,తుమ్మల ఆనందం తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్ ల పంపిణీ..

**సూర్య పెద్దపల్లి**



లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఎలైట్ అధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లైశెట్టి బిక్షపతి ఆర్థిక సహాయంతో పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గురువా రం ఎగ్జామ్ పాడ్స్, పెన్నులు, పెన్సిల్లు అందించారు. విధ్యార్థులు శ్రద్ధగా చదువుకుని భవిష్యత్ కల సాకారం చేసుకోవాలని భిక్షపతి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ కార్యదర్శి పిట్ట వెంకటేష్, కోశాధికారి అతీఫ్, ప్రధానోపాధ్యాయులు లత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.